Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 119, పేజీలు - 08

బుధవారం, జూలై 19, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ప్రత్యర్థులపై అస్త్రసన్యాస అస్త్రం

### బీఆర్ఎస్ పక్కా వ్యూహం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మూడోసారి అధికారంలోకి రావాలని భావిస్తున్న అధికార బీఆర్ఎస్ ప్రత్యర్థులపై వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. తమను ఓడిస్తారని అనుమానం ఉన్న నేతలను అస్త్రసన్యాసం చేయించేలా పావులు కదుపుతోంది. అన్ని పార్టీలో ఉన్న బీఆర్ఎస్ కోవర్టుల సాయంతో ప్రత్యర్థుల బలహీనతలను తెలుసుకుని దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగిన బీజేపీ గ్రాఫ్‌ను అమాంతం పడగొట్టాడు. పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్‌ను మార్పించడంలో బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ పాత్ర లేదని చెప్పలే.

**ఇప్పుడు రేవంత్ పై నజర్**

బీజేపీ గ్రాఫ్ పడిపోతుండడంతో అది ఇక తమకు పోటీ కాదని బీఆర్ఎస్ డిసైడ్ అయింది. కర్ణాకట ఎన్నికల ఫలితాల తర్వాత దూకుడు పెంచిన కాంగ్రెస్ బీఆర్ఎస్‌తో ఢీ అంటే ఢీ అంటోంది. రేవంత్‌రెడ్డి సారథ్యంలో కీలక నేతలను ఆకర్షిస్తోంది. పరిస్థితి చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌తో ముప్పు పొంచి ఉందన్న భావన గులాబీ బాస్‌కు తట్టింది. ఇంటలిజెన్స్ నివేదికలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి. దీంతో రేవంత్‌పై కేసీఆర్ ఫోకస్ పెట్టారు. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ కు కరెక్ట్ కాదని ఆయన వల్ల కాంగ్రెస్‌కు డ్యామేజ్ జరుగుతోదని బీఆర్ఎస్ నేతలు ముఖ్యంగా కేటీఆర్ ఆవేదన చెందుతూండటం ఇందులో భాగమే.

**రేవంత్‌తోనే ముప్పు**

తెలంగాణలో రేవంత్‌రెడ్డిని మాత్రమే బీఆర్ఎస్ ప్రత్యర్థిగా అనుకుంటోంది. అందుకే ఆయనే టార్గెట్‌గా రాజకీయం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌కు ఆయనపై నమ్మకం తగ్గించేందుకు ప్రత్యేకమైన వ్యూహాలు రచిస్తోంది. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్ అంశంపై మాట్లాడిన అంశంపై చంద్రబాబు, టీడీపీకి లింక్ పెట్టడం వ్యూహాత్మకమేనని భావిస్తున్నారు. చంద్రబాబు, టీడీపీ ప్రస్తావన తీసుకు రావడం ద్వారా బీఆర్ఎస్ ఆశించిన రాజకీయ ప్రయోజనం కేవలం రేవంత్‌రెడ్డిపై హైకమాండ్ విశ్వాసం తగ్గించడమేనంటున్నారు.

**రాహుల్‌కు ట్వీట్‌లు**

6లో ▶

## ఢిల్లీలో ఇండియా కూటమి కార్యాలయం

### - త్వరలోనే ముంబైలో మరో భేటీ

- బెంగళూరులో ముగిసిన విపక్షాల రెండ్రోజుల సమావేశం
- ఢిల్లీలో ఇండియా కూటమి సెక్రటేరియట్ ఏర్పాటు
- త్వరలో ముంబైలో మరోసారి భేటీ కానున్నట్లు వెల్లడి




**బెంగళూరు (ప్రశ్న న్యూస్)** కేంద్రంలో వరుసగా రెండుసార్లు గెలిచిన మోదీ సర్కారును మరోసారి అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు దేశంలోని ప్రతిపక్షాలు వ్యూహాలు పదును పెడుతున్నాయి. ఇప్పటికే ఒకసారి బిహార్ రాజధాని పాట్నాలో సమావేశం నిర్వహించిన ప్రతిపక్షాలు తాజాగా సోమ, మంగళవారాల్లో బెంగళూరులో సమావేశం అయ్యాయి. ఇందులో కీలక నిర్ణయాలు, ప్రకటనలు చేశారు. ఈ కూటమికి ఇప్పటికే ఇండియా (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్) గా నామకరణం చేసినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వెల్లడించారు. రెండు రోజుల సమావేశంలో చర్చించిన వివరాలను భేటీ అనంతరం 26 పార్టీలకు చెందిన నేతలందరూ ఉమ్మడి

6లో ▶

## వివేకా హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో కడప ఎంపీ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుచేయాలంటూ దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని సీబీఐ కోర్టును అభ్యర్థించింది. కౌంటర్ దాఖలు చేయడంతోపాటు లేటెస్ట్ ఛార్జిషీటు, కేసు ఒరిజినల్ ఫైల్ ను సీల్డ్ కవర్ లో పెట్టి అందజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది చాలా సీరియస్ విషయమని, అవినాష్ రెడ్డి, గంగిరెడ్డి బెయిల్ పిటిషన్లు కలిపే వింటామని స్పష్టం చేసింది. గంగిరెడ్డి బెయిల్ పిటిషన్ వేరుగా వినాలని గంగిరెడ్డి తరఫు లాయరు కోరగా అవినాష్ రెడ్డి బెయిల్

6లో ▶

## చిరు వ్యాపారుల ముఖాల్లో చిరునవ్వు

### - జగనన్న తోడు నగదు జమ



అమరావతి (ప్రశ్న న్యూస్) వడ్డీలేని రుణ సాయంతో చిరు వ్యాపారుల ముఖాల్లో చిరునవ్వు వెల్లివిరుస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. జగనన్న తోడు పథకంలో భాగంగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జగనన్న తోడు నిధులను విడుదల చేశారు. 5,10,412 మంది లబ్ధిదారులకు రూ. 560.73 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. చిరు వ్యాపారులకు మంచి చేయాలన్న ఉద్దేశంతోనే జగనన్న తోడు పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పుకొచ్చారు. ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ. 10 వేలు అందివ్వడంతో పాటు దానిపై వడ్డీ కూడా ప్రభుత్వమే చెల్లిస్తున్నట్లు జగన్ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందే వారిలో దాదాపు 85 శాతం మంది మహిళలే ఉన్నారని వెల్లడించారు. సంక్షేమ పథకాల విషయంలో దేశం మొత్తం సంఖ్య కంటే ఏపీలో సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎక్కువగా ఉండటం ఒక అరుదైన ఘటన అని పేర్కొన్నారు.

**వరుసగా నాలుగో ఏడాదిలోనూ నిధుల విడుదల**

అధికారంలోకి వచ్చిన తర్వాత వరుసగా నాలుగో ఏడాదిలోనూ జగనన్న తోడు నిధులు ఇచ్చామని పేర్కొన్నారు. ' దేశంలో ఎక్కడా ఇన్ని లక్షలమందికి ఈ రకంగా మంచి చేయడం లేదు. ఇన్ని లక్షలమంది చిరువ్యాపారులకు ఎక్కడా ఇంత మేలు జరడం లేదు. దేశం మొత్తం ఇస్తున్న రుణాలు కంటే ఆంధ్ర రాష్ట్రంలో లబ్ధిదారుల సంఖ్య అంతకన్నా ఎక్కువ ఉంది. ఈ పథకాన్ని పగడ్బందీగా నడుపుతున్న బ్యాంకర్లు, సచివాలయాల వ్యవస్థ, మెప్మా తదితర శాఖలకు అభినందనలు. పేదవాడికి మంచి జరిగేలా చేసే యజ్ఞం సత్ఫలితాలను ఇస్తోంది. ఇంతవరకూ

6లో ▶

## తొలిసారి గాంధీభవన్‌కు పొంగులేటి

### - శాలువా కప్పి సత్కరించిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఖమ్మం మాజీ ఎంపీ, ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మొదటిసారి గాంధీ భవన్ కు వచ్చారు. ఆయనకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ నెలలో ఖమ్మంలో జరిగిన భారీ బహిరంగ సభలో లక్షలాదిమంది కార్యకర్తలు, అభిమానుల మధ్య రాహుల్ గాంధీ సమక్షంలో పొంగులేటి కాంగ్రెస్ లో చేరిన విషయం తెలిసిందే. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రాహుల్ గాంధీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. పొంగులేటితో పాటు పలువురు కీలక నేతలు కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ లో చేరిన తర్వాత మొదటిసారి గాంధీ భవన్ కు వచ్చిన

6లో ▶

## బీఆర్ఎస్‌కు తీగల కృష్ణారెడ్డి గుడ్‌బై.?

- బీఆర్ఎస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ
- పార్టీని వీడుతోన్న కీలక నేత తీగల కృష్ణారెడ్డి
- మాణిక్ రావు థాక్రే, రేవంత్‌రెడ్డితో భేటీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎన్నికలు సమీపిస్తోన్న వేళ అధికార పార్టీ బీఆర్ఎస్‌కు షాకుల మీద షాక్‌లు తగుతున్నాయి. ఇప్పటికే కొంత మంది బాడా నేతలు కారు దిగి ప్రతిపక్ష పార్టీల గడప తొక్కగా అదే దారిలో మరికొంత మంది కూడా నడుస్తున్నారు. కాగా ఇప్పుడు బీఆర్ఎస్‌లో బిగ్ షాట్, మహేశ్వరం మాజీ

6లో ▶

## ఎకరం రూ.50 కోట్ల విలువైన భూమి రూ.3.41కోట్లకే?

- బీఆర్ఎస్, రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు
- కోకాపేటలో బీఆర్ఎఎస్ పార్టీకి 11 ఎకరాల భూ కేటాయింపులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీకి కోకాపేట్‌లో 11 ఎకరాల స్థలాన్ని కేటాయించిన సంగతి తెలిసిందే. నాలెడ్జ్ సెంటర్ (సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ అండ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్) కోసం ఆ స్థలాన్ని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఉత్తర్వులపై వివరణ ఇవ్వాలని

6లో ▶

## పొత్తులపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు



- టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేసే అవకాశం ఉందన్న పవన్
- సీఎం ఎవరనేది ఫలితాలను బట్టి నిర్ణయిస్తామని వ్యాఖ్య
- వైసీపీని గద్దె దించడమే తన లక్ష్యమని స్పష్టీకరణ

6లో ▶

## పథకానికి పంగనామాలు, రైతులకు ఎగనామాలు

### - కేసీఆర్‌పై షర్మిల మళ్లీ ఘాటు వ్యాఖ్యలు



6లో ▶

## ప్రతిపక్షంలో ఉండి విదేశీ శక్తుల సహకారం తీసుకోలేదు

- మూడోసారి అధికారంలోకి ఎన్డీయే, మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- ఎన్డీయేకు దేశమే ప్రథమ ప్రాధాన్యతా అంశమని స్పష్టీకరణ
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాజిటివ్ పాలిటిక్స్ చేశామన్న ప్రధాని
- రాజకీయాల్లో పోటీతత్వం ఉండాలి కానీ శత్రుత్వం ఉండరాదని వ్యాఖ్య
- ప్రతికూలతతో నిర్మించబడిన పొత్తులు ఎన్నడూ గెలువవని ఎద్దేవా
- ప్రతిపక్ష ఇండియా కు కౌంటర్ గా మోదీ భారత్ వ్యాఖ్య

6లో ▶




## రెడ్ అలెర్ట్... జనాలు జర భద్రం

- తెలంగాణలో మూడు రోజుల పాటు వరుణుడి విజృంభణ
- పలు జిల్లాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు
- ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రజలకు వాతవరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తన ద్రోణి ఏర్పడటంతో తెలంగాణలోని మంగళవారం నుంచి మూడు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న వెల్లడించారు.

6లో ▶



# ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గా శ్రీనివాసులు



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ కు నూతన డిప్యూటీ కమిషనర్ గా శ్రీనివాసులు నియమితులయ్యారు.

ప్రస్తుతం కార్వాన్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఉప్పల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించిన అరుణకుమారి సరూర్ నగర్ డిప్యూటీ కమిషనర్ గా బదిలీ అయ్యారు.

# ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు అందించిన బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) నాచారం అంబేద్కర్ నగర్ లో నివసించే రమణ నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ హాస్టల్లో ఆయాగా పనిచేస్తున్నది. అనారోగ్య కారణాలతో భర్త కూడా చనిపోయారు. అలాంటిది కొద్దిరోజుల క్రితం చౌటుప్పల్ లో జరిగిన ప్రమాదంలో తన రెండు కాళు కోల్పోవడం జరిగింది. కృత్రిమ కాళ్లు ఏర్పాటు కొరకు గాంధీ హాస్పిటల్ లో సంప్రదించగా ప్రభుత్వం నుండి వచ్చే కృత్రిమ కాలు ఒక కాలు ఉన్నవారికి ఇంకో కాలు కృత్రిమ కాలు ఇబ్బంది ఉండదు కానీ రెండు కాళ్లు లేని వారికి ప్రభుత్వం నుండి వచ్చే కృత్రిమ కాళ్లు బరువుగా ఉండడంతో నడవడంలో ఇబ్బంది అవుతుంది వెంటేనే వారికి అవసరమైన ఆర్థిక సహాయం మరియు నిత్యావసర సరుకులు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భారాస రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారాస రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్, రామకృష్ణ, అంజి ,కట్ట బుచ్చన్న గౌడ్, విఠల్ యాదవ్ ,గణేష్ ,రాజు కర్ణ ,లడ్డు ,శివ ,నరసింహా ,షేక్ రఫీక్ ,మధు ,రమేష్, అర్జున్ భాను ,రాజబాబు, బొడ్డు శివ, కెప్టెన్ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా: బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) మల్లాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ కు చెందిన ఆటో డ్రైవర్ కొలిపాక వేణు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. ఆటో డ్రైవర్ల ద్వారా విషయం తెలుసుకున్న బి ఎల్ అర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భారాస రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి వారి నివాసానికి వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తమ ట్రస్టు ద్వారా ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి కటార్ల భాస్కర్, కాల్వల అంజి, రామాంజి, శ్రీశైలం యాదవ్ బోదాస్ నరేష్ ,ఆటో శీను, సంతు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ వ్యతిరేక కార్యకాలపాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## రామగుండం నియోజకవర్గం దళిత బంధు లబ్దిదారులు



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) రామగుండం నియోజకవర్గం లో గత రెండు మూడు రోజుల నుండి పార్టీ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటున్న కందుల సంధ్యా రాణి జెడ్పిటిసి పాలకుర్తి, కార్పోరేటర్ పాతిపెల్లి లక్ష్మి ఎల్లయ్య, కొంకటి లక్ష్మీనారాయణ మాజీ మేయర్, మిర్యాల రాజిరెడ్డి జనరల్ సెక్రటరి టిబిజికెఎస్, బయ్యపు మనోహర్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలనీ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని రామగుండం నియోజకవర్గం దళిత బంధు లబ్ధిదారులు కోరారు. మంగళవారం స్దానిక తిలక్ నగర్లోని ఓ ఫంక్షన్ హాల్లో దళిత బంధు లబ్ధిదారులు సమావేశం నిర్వహించారు.

రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ ని బి.ఆర్.ఎస్ పార్టిని చులకన చేసి, ఈ ప్రాంతంలో ప్రతిపక్షాలకు మేలు చేసే చర్యలకు 5 గురు నాయకులు ప్రవర్తిస్తున్నరని తెలిపారు. ఈ ప్రాంతంలోని దళిత సంఘాల దళితులంతా ఎమ్మెల్యే కి మద్దతు ఇస్తున్న సందర్భంలో చందర్ ని ఇబ్బందులు పెట్టే చర్యలు చేస్తున్నరని వారిపై చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఈ సమావేశంలో రామగుండం నియోజకవర్గం దళితబంధు లబ్ధిదారులు నీరటి శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ బాసంపెల్లి శ్రీనివాస్ కొలుగూరి సాయి కుమార్ లంకదాసరి హరికృష్ణ ఓదేలు కొడి రామకృష్ణ ఆయుల్ల నాగరాజు అనంతుల రవికుమార్ నల్లాల ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిసిపి ఎల్ బి నగర్ కార్యాలయం,నాగోల్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతన డిసిపి ఎల్ బి నగర్ కార్యాలయం, నాగోల్ పోలీస్ స్టేషన్ కమిషనర్ డి ఎస్ చౌహాన్ ఐపిఎస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పోలీస్ కమిషనర్ డి ఎస్ చౌహాన్ మాట్లాడుతూ, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతన డిసిపి ఎల్ బి నగర్ కార్యాలయం, నాగోల్ పోలీస్ స్టేషన్ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను అదుపులో ఉంచడానికి పోలీసులు శక్తి వంచన లేకుండా పని చేస్తున్నారన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రపంచ స్థాయి కార్పోరేట్ కంపెనీలు, ప్రముఖ ఐటి కంపెనీలు పని చేస్తున్నాయని, వారి క్షేమం కోసం ఇరవై నాలుగు గంటలపాటు పోలీసు వారి పటిష్టమైన పెట్రోలింగ్ ద్వారా ఇక్కడ నేరాలు అదుపులో ఉన్నాయని తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా మీద, కల్తీ విత్తనాల మీద ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎన్నో కేసులు నమోదు చేసామని తెలిపారు. ఈవ్ టీజింగ్, మహిళల మీద వేధింపులు, చైన్ స్నాచింగ్, డ్రగ్స్ అక్రమ రవాణా, వాహనాల తప్పుడు నంబర్ ప్లేట్లు వంటి ఎన్నో రకాల నేరాల మీద కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అందువల్లే రాచకొండ పరిధిలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని పేర్కొన్నారు. రోడ్ల మీద, కళాశాలల్లో, పని చేసే చోట ఎదురయ్యే వేధింపులు మరియు సామాజిక మాధ్యమాల్లో అపరిచితుల నుండి ఎదురయ్యే వేధింపుల గురించి భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాట్లాడుతూ, తెలంగాణా పోలీస్ శాఖ శాంతి భద్రతల నిర్వహణలో అద్భుతంగా పని చేస్తోందని, పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం మరిన్ని పోలీస్ స్టేషన్ల ఏర్పాటు జరుగుతుందని, పోలీసు శాఖకు అవసరమైన అన్ని రకాల తోడ్పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే పూర్తిగా అధునాతమైన నూతన నాగోల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని మరో చోట నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ సత్యనారాయణ,



ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ అరుణ, డిసిపి ఎల్ బి నగర్ సాయి శ్రీ , ఎసిపిలు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల ఇబ్బందులు పట్టించుకోని మేయర్, ఎమ్మెల్యే

## అస్తవ్యస్తంగా సప్తగిరి కాలనీ రోడ్డు



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) గోదావరిఖని స్థానిక సప్తగిరి కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సరిగా లేకపోవడంతో వర్షానికి గుంతలు పడిన రోడ్లపై వర్షపు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వెంటనే రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాలకవర్గ అధికారులను మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే రామగుండం మున్సిపల్ మేయర్ స్థానిక శాసనసభ్యులు కోరు కంటి చందర్ ఒకసారి సప్తగిరి కాలనీ రోడ్లను పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఇది చేసాం అది చేసాం అభివృద్ధి మేమే చేసాం అని గొప్పలు చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యేకు మేయర్ కు అధికారులకు సప్తగిరి కాలనీ రోడ్డు చూస్తేనే అభివృద్ధి ఎలా ఉందో అర్థమవుతున్నది కాలనీ ప్రజలు బయటికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారని పూర్తిగా రోడ్డు బురదమయమై రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వెంటనే రోడ్డు వేసి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

# కోర్ కంటి చందర్

## మనవరాలు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ



మంథని( ప్రశ్న న్యూస్ ) గోదావరిఖని పట్టణంలోని శ్రీమయి రెసిడెన్సీలో పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మనుమరాలి నామకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనీ చిన్నారిని ఆశీర్వదించిన మంథని మున్సిపల్ చైర్పర్సన్పుట్ట శైలజ ఆమె వెంట బు ద్యార్థి రాణి బత్తుల విజయలక్ష్మి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లే



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం రేణుకా మాతా ఆశీస్సులతో ప్రజలందరిని చల్లగా చూడాలని పసల్ వాది ఉష రవి కిషోర్ దంపతులు మాతాను వేడుకున్నట్టు తెలిపారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ద్వితీయ వార్షికోత్సవం అనంతరం 33 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం లో మెదక్ పట్టణ కేంద్రానికి చెందిన పసలవాది ప్రమీల బాలయ్య, ఉష రవి దంపతులు ఎల్లమ్మ అభిషేక అలంకరణ కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరిక ల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమ రాజగౌడ్, లక్ష్మినారాయణగౌడ్, ,సత్యనారాయణగౌడ్, యాదగౌడ్, శేఖర్, దుర్గ ప్రసాద్ గౌడ్ , పాపగౌడ్, దశరథం ,సింగన్నగారినర్సింలు ,నర్సిములు, మధుసూదన్, వెంకటేష్ ,లక్ష్మిభాయి, సులోచన, మేఘమాల ,కిషోర్, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్య - వైద్యం అందించడంలో ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) మంగళవారం ప్రజావాణి సమావేశమందిరంలో పల్లె దవాఖాన , మనవురూ - మనబడి సంబంధించిన పనులపై ఇంజనీరింగ్ అధికారులు , ఎంపీడీఓ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భము గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామ%శీ% లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడానికి, పల్లె దవాఖానా ల ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఆర్.ఎం.పి , పీఎంపీ డాక్టర్స్ ప్రమేయం లేకుండా, పల్లె దవాఖాన లలో ఎంబిబిఎస్ డాక్టర్లతో పాటు అర్హత కలిగిన వైద్య సిబ్బంది తో సేవలు అందుతాయని తెలిపారు. ప్రజాప్రతినిధుల సహకారాలు తీసుకొని పల్లె దవాఖానాలు ఏర్పాటు త్వరగా పనులు పూర్తీ చేయాలన్నారు, అల్లాదుర్గ్ , రంగం పెట్ , వెల్దుర్తి లలో గల పిహెచ్సి రిపేరింగ్ పనులు పూర్తీ చేయాలన్నారు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించాటానికి పాఠ శాల లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నది , మనవురూ - మనబడి కి సంబంధించిన పనులు పూర్తి ఐన వాటి వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎక్కడైనా ఇంకా పనులు మొదలు పెట్టకపోతే సంబంధిత అధికారు లు దగ్గరుండి మార్కింగ్ వేసి పనులు ప్రారంభించాలని అన్నారు . ఈకార్యక్రమంలో డిఎంహెచ్ఓ చందు నాయక్ , డీపీవో సాయిబాబా , పంచాయత్ రాజ్ ఈ ఈ సత్యనారాయణ రెడ్డి , డిఇఓ రాధాకిషన్ , సంబంధిత శాఖ ఇంజనీర్లు, ఏం పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# వికటించిన వైద్యం మారిన ముఖం రూపురేఖలు



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) ఉన్న ఇబ్బంది పోవాలని వైద్యం కోసం సూపర్ స్పెషాలిటి ఆసుపత్రికి వెళ్లి సరైన వైద్యం అందక కొత్త ఇబ్బంది ఎదుర్కొని ఆర్థిక పరిస్థితి బాగాలేనప్పటికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రి చుట్టూ తిరుగుతున్నాడు. దీనికి సంబందించిన వివరాల్లోకి వెళితే భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం రుద్రంపూర్ కు చెందిన ఓ వ్యక్తి చెవి నొప్పితో బాధపడుతూ కొత్తగూడెంలో కార్పొరేట్ స్థాయి వైద్యం అంటూ ప్రచారం చేస్తున్న ఆసుపత్రిలో వైద్యం కోసం వెళ్ళాడు. చెవిలో ఎటువంటి సమస్య లేదన్న డాక్టర్ చెవులలో ఏర్పడే గులిమి కారణంగా ఇబ్బంది వస్తుందని దాన్ని శుభ్రం చేస్తానన్నారు. అంతే సదరు ఈ.ఎన్.టి డాక్టర్ చేసిన వైద్యం ఏమిటన్నది పక్కన పెడితె చెవిలో ఇబ్బంది అని వెళ్లిన బాధితుడికి కొత్త సమస్య మొదలైంది. చెవిలో నుండి విపరీతంగా నీరు, చీము వస్తు చాలా ఇబ్బంది పడ్డాడు. చెవి నొప్పి సంగతి పక్కన పెడితే ప్రస్తుతం ఆ పెషేంట్ ముఖం (పేస్) రూపు రేఖలు కూడ మారిపోయాయి. ముఖం ఓ వైపు వంకరగా మారడానికి ఆ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి వైద్యమే కారణమని ఆయన కుటుంబ సభ్యులు వాపోతున్నారు. కాగా ఈ కొత్తగూడెంలోని ఆ సూపర్ స్పెషాలి ఆసుపత్రిలో జరిగిన ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు బయటకు రావాల్సి ఉంది.

# దోమల నివారణ చర్యలేవి

## ముందు జాగ్రత్తలు తీసుకొని ప్రభుత్వ అధికారులు



మంథని( ప్రశ్న న్యూస్ ) మురుగునీరు నిల్వ ఉంటే దోమలు పెరుగుతాయి. కాబట్టి మురుగునీరుపారేలా చూడడం గ్రామపంచాయతీల విధి. నీరు నిలువచేరకుండా చూడడం మురికినీటిపై దోమలు గుడ్డు పెట్టకుండా దోమల నివారణ మందులు పిచికారి చేయడం లాంటి చర్యలు చేపట్టాలి. దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా నివారణకు దోమల నివారణ మందు పిచికారి చేయాల్సి ఉంది. కానీ మంథని మునిసిపాలిటీ పరిధిలో ఈ చర్యలేవీ కానరావడం లేదు. మలేరియా వ్యాధి నివారణకు విష జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తం చేయాల్సిన ప్రభుత్వ అధికారులు ఎక్కడా కనిపించడం లేదు. మురికి కాలువల్లో పూడికతీత పనులు పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ దోమల నివారణ మందులు అన్ని వార్డులలో పిచికారి చేయించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## సంపాదకీయం

# ఇప్పటి వరకు లెక్క... ఇప్పటి నుంచి ఒక లెక్క

దేశ రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయ్. 2024 ఎన్నికలే టార్గెట్‌గా రాజకీయం రోజుకో మలుపు తిరుగుతోంది. బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా దేశంలో సరికొత్త రాజకీయ కూటమి అవతరించబోతోంది. బెంగళూరు అందుకు వేదికగా మారింది. ఇంతకీ, విపక్షాల నయా ప్లాన్ ఏంటి?. కొత్త కూటమిలో చేరబోయే పార్టీలేంటి?. కామన్ అజెండాగా ఏం ఉండబోతోంది?మొత్తం 26 పార్టీలు, అందరి టార్గెట్ ఒక్కటే. బీజేపీని ఓడించడం, మోదీ సర్కార్‌ను గద్దె దించడం, ఎలాగైనాసరే 2024లో ఢిల్లీ పీఠాన్ని దక్కించుకోవడం. ఇదీ, బెంగళూరులో జరిగిన విపక్షాల మీటింగ్ అజెండా. ఏదిఏమైనాసరే ఈసారి టార్గెట్ కొట్టాల్సిందే. బీజేపీని గద్దె దించాల్సిందేనన్న పట్టుదలతో ఉన్నాయ్ విపక్షాలు. అందుకోసం రెండ్రోజులుగా బెంగళూరు వేదికగా వ్యూహరచన చేస్తున్నాయ్.2014లో బీజేపీ ఘన విజయం సాధించింది. అప్పటి వరకూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ చాలా రాష్ట్రాల్లో ఉనికి కోల్పోయింది. క్రమంగా బీజేపీ క్యాడర్ పెరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ చరిష్మా పుణ్యమా ఆ పార్టీకి ఎక్కడిలేని బూస్టప్ వచ్చింది. ఆయనే స్టార్ క్యాంపెయినర్ అయ్యారు. బీజేపీ అంటే నరేంద్ర మోదీయే అనే స్థాయిలో తన మార్క్ చూపించారు మోదీ. అటు మోదీకి ఆదరణ పెరుగుతూ వస్తుంటే...దాదాపు 125 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ డీలా పడుతూ వచ్చింది. ఇప్పుడిప్పుడే కాస్త కోలుకుంటోంది. ఇప్పటివరకూ ఒకలెక్క-ఇకనుంచి మరోలెక్క అన్నట్టుగా ముందుకెళ్తున్నాయ్ విపక్షాలు. 2014, 2019 ఎన్నికల్లో చేసిన తప్పిదాలు చేయకుండా ఐక్యతను ప్రదర్శిస్తున్నాయి. అందుకే, బీజేపీని, మోదీని ఎదుర్కొనే వ్యూహాలు, జనరల్ ఎలక్షన్స్‌కు రోడ్‌మ్యాప్‌ను సిద్ధంచేసుకునే పనిలో పడ్డాయ్ విపక్షాలు. అయితే, నాన్ బీజేపీ పక్షాలను ఏకం చేయడంలో సక్సెస్ సాధించింది కాంగ్రెస్. పట్నాలో జరిగిన విపక్షాల భేటీకి కేవలం 15 పార్టీలు మాత్రమే హాజరైతే, బెంగళూరు మీటింగ్‌కి మాత్రం 26 పార్టీలు అటెండ్ కావడం దేశ రాజకీయాల్లో సంచలనంగా మారింది.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కొంత వరకూ ప్రభావం చూపించింది. కర్ణాటకలో ఆ పార్టీ సాధించిన విజయమే ఇందుకు ఉదాహరణ. అవి అసెంబ్లీ ఎన్నికలు. ఇప్పుడు రాబోయేవి లోక్‌సభ ఎన్నికలు. అంటే...ఢిల్లీలో ఏ పార్టీ గద్దెనెక్కుతుందో డిసైడ్ చేసే ఎలక్షన్స్ ఇవి. అందులోనూ వరుసగా రెండుసార్లు కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జోష్‌తో ఉంది బీజేపీ. ఆ పార్టీని ఒంటరిగా కాంగ్రెస్ ఢీకొట్టే పరిస్థితైతే లేదు. ఇప్పుడా పార్టీకి కావాల్సింది బలం, బలగం. ఆ బలాన్ని సమకూర్చుకునే పనిలో పడింది కాంగ్రెస్ హైకమాండ్. అందులో భాగంగానే విపక్షాలతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ బలగాన్ని పెంచుకునేందుకు తీవ్రంగానే ప్రయత్నిస్తోంది. ఇప్పుడు బెంగళూరు వేదికగా జరుగుతున్న భేటీ కూడా ఇందులో భాగమే. ఈ సమావేశానికి 26 పార్టీలకు చెందిన నేతలు హాజరవుతారని కాంగ్రెస్ స్వయంగా ప్రకటించింది. ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ సమావేశాన్ని లీడ్ చేయనున్నారు. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏంటంటే...విపక్షాలను తామే లీడ్ చేస్తున్నామని కాంగ్రెస్ పరోక్షంగా ప్రచారం చేసుకుంటోంది. ఈ సమావేశానికి ముందు కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే పట్నాలో ఓ సారి విపక్షాలు భేటీ అయ్యాయి. ఈ సమావేశం తరవాత ఎన్డీయే లో భయం మొదలైందని అన్నారు జైరాం. "మేమంతా ఒక్కటవడం బీజేపీని తెగ ఇబ్బంది పెడుతోంది. అందుకే వాళ్లు కూడా బల సమీకరణపై దృష్టి పెట్టారు" అని వెల్లడించారు. కాంగ్రెస్ సీనియర్ నేతలంతా ఇప్పుడిదే మాట చెబుతున్నారు. పైగా యూపియే పేరు కూడా మారిపోయింది.. దేశ రాజకీయాల్లో బెంగళూరు భేటీ గేమ్ ఛేంజర్ అవుతుంది. గమనిస్తూ ఉండండి. ఇకపై ఏ విషయంలోనైనా సరే...కలిసికట్టుగా ఉంటూ నిర్ణయాలు తీసుకుంటామని కాంగ్రెస్ సీనియర్ నేతలు క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడిప్పుడే విభేదాలను మర్చిపోయి పార్టీలు ఒక్కటవుతున్నాయి. జాతీయ హోదా పొందిన ఆప్, కాంగ్రెస్‌తో మైత్రికి సిద్ధమైంది. ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో ఈ రెండు పార్టీల మధ్య సయోధ్య కుదిరింది. ఇలా పలు పార్టీలు తమ విభేదాలను పక్కన పెట్టి కలిసిపోవడం కాంగ్రెస్‌లో కాన్ఫిడెన్స్ పెంచుతోంది. అయితే...ఇక్కడ ప్రధానంగా వినిపిస్తున్న ప్రశ్న ఏంటంటే "వారసత్వ రాజకీయాలు" అనే ముద్రని బీజేపీ ఇప్పటికే విపక్షాలపై వేసేసింది. "మేం దేశం కోసం ఆలోచిస్తే..వాళ్లు కుటుంబం కోసం ఆలోచిస్తారు" అని ప్రచారం చేస్తోంది. ఇది విపక్షాలకు గట్టి దెబ్బే.

అలా అని పూర్తిస్థాయిలో ఇది ప్రభావం చూపుతుందని చెప్పలేం. కాంగ్రెస్ గతంలోలా లేదు. బీజేపీ వేసే ప్రతి కౌంటర్‌ని ఎన్‌కౌంటర్ చేస్తోంది. సోషల్ మీడియాలో క్యాంపెయినింగ్ స్టైల్ కూడా మార్చింది. ఆర్నెల్లలో ఆ పార్టీలో ఎంతో కొంత మార్పు కనిపిస్తోంది. అదానీ వ్యవహారాన్ని పార్లమెంట్‌లో పదేపదే ప్రస్తావించిన పార్టీ కాంగ్రెస్ మాత్రమే. ఈ విషయంలో చాలా గట్టిగానే నిలబడింది. ఆ తరవాత రాహుల్ గాంధీపై అనర్హతా వేటు వేయడాన్నీ విపక్షాలను ఒక్కటి చేసేందుకు ఉపయోగించుకుంది.

ఇందులో కొంత వరకూ కాంగ్రెస్ సక్సెస్ అయినట్టే. కానీ...ప్రస్తుతం బీజేపీ క్యాడర్ చాలా స్ట్రాంగ్‌గా ఉంది. అంత సులువుగా ఆ పార్టీని పక్కన పెట్టి ప్రజలంతా కలిసి గద్దె దించే పరిస్థితులైతే లేవు. బహుశా విపక్షాల ప్రచారంతో కొంత వరకూ సీట్లు కోల్పోయినా అధికారంలోకి రాకపోవడానికి పెద్ద కారణాలైతే కనిపించడం లేదు. ప్రధాని నరేంద్ర మోదీకి విదేశాల్లోనూ క్రేజ్ ఉండడం....ఆ పార్టీకి మరో అడ్వాంటేజ్ అయింది. ఇప్పుడు కావాల్సింది బీజేపీ విధానాలపై డైరెక్ట్ అటాక్ చేసే బలమైన కూటమి.

కాంగ్రెస్ ఆ ప్రయత్నాలు మొదలు పెట్టినా...చివరి వరకూ ఆ బలం అలాగే ఉంటుందా లేదా అన్నది తేలాల్సి ఉంది.

# అధికామాసం అంటే ఏమిటి




కొద్దీ రోజులలో ఆషాడ మాసం ముగుస్తుంది అనంతరం లక్ష్మీప్రదమైన శ్రావణమాసం వస్తుంది ఈసారి రెండు శ్రావణమాసాలు రాబోతున్నాయి వాటిలో మొదటిది అధికమాసం (ఈనెల 18 నుండి) ఇంతకీ "అధికమాసం" అంటే ఏమిటి ? అధిక శ్రావణమాసంలో శుభకార్యాలు చేయవచ్చా ? ఇలా ఎన్నో ప్రశ్నలు సహజంగానే ఎదురవుతాయి. జ్యోతిష్య శాస్త్ర ప్రకారం కాలగణన సూర్య, చంద్రుల ఆధారంగా జరుగుతుంది. సూర్యుణ్ణి ఆధారంగా తీసుకొని లెక్కకట్టే కాలమానాన్ని "సౌరమానం" అని, చంద్రుణ్ణి ఆధారంగా తీసుకొని సంవత్సర గణాన్ని "చంద్రమాసం" అని అంటారు. చంద్రమాసంలో నెల అంటే 29, 53 రోజులు దీని ప్రకారం చంద్రమాసంలో ఏడాదికి 354 రోజులు, సౌర మాసంలో ఏడాదికి 365 రోజులు, అంటే సౌరమానానికి చంద్రమానానికి మధ్య ఏడాదిలో 11 రోజులు తేడా ఏర్పడుతుంది. ఈ వ్యత్యాసాన్ని సరిచెయ్యడానికి 32 నెలలకు ఒకసారి ఒక మాసాన్ని అధికంగా జోడిస్తారు. దానినే "అధికమాసం" అని అంటారు.

### అధికామాసంలో ఎం చేయాలి.?

అధికమాసంలో శుభకార్యాలను ఆచరించడం నిషిద్ధమని శాస్త్రాలు తెలియజేశాయి. దీని ప్రకారం వివాహాలు, ఉపనయనాలు, గృహప్రవేశాలు, శంకుస్థాపనలు తదితరాలను శుభకార్యాలు ఈవారం ఈ మాసంలో చేయకూడదు. పిత్రుకార్యాలను కూడా అధికమాసంలో కాకుండా నిజమాసంలోనే జరపాలి. కానీ అధికమాసానికి తనదైన విశిష్టత ఉన్నది. మహా విష్ణువుకు ఇది ప్రత్యేకమైన నెల దీనికి "పురుషోత్తమ మాసము" అనే పేరును ఆయనే ప్రసాదించాడని. ఈ మాసంలో చేపట్టే దైవకార్యాలకు అధికమైన ఫలాలు లభిస్తాయని వరమిచ్చాడని పురాణాలు చెబుతున్నాయి. అధికమాస మహిమ గురించి మహా విష్ణువును లక్ష్మీదేవి అడిగినప్పుడు "పురుషోత్తమ మాసంలో" ఎవరైతే పొందినది స్నానాలు, జప, హెూమాలు, దానాలు ఆచరిస్తారో వారికి సాధారణ మాసాల కన్నా అనేక రేట్ల ఫలితాలు లభిస్తాయి. అధికమాసంలో పుణ్య కర్మలు ఆచరించని వారి జీవితాల్లో కష్ట, నష్టాలు ఎదురవుతాయి అని శాస్త్రాలు చెపుచున్నాయి.

ముఖ్య గమనిక: శ్రావణ ఉపవాసాలు, వ్రతాలు, ఆగస్టు 17 నుండి ఉపవాసాలు, వ్రతాలు చేయాలి అని శాస్త్రాలు చెబుతున్నాయి

నినియర్ జేర్నలిస్టు వెంకటాయోగి రఘురామ్.

# పూలను వండుదాం..





క్యాలీ ఫ్లవర్ పువ్వులు వెన్నముద్దల్లా ఉంటాయి. సరిగ్గా వండితే గొంతులోకి రుచిగా జారుతాయి. తెలుగువారి వంట గదుల్లోకి లేటుగా వచ్చినా లేటెస్ట్ రెసిపీతో ఎప్పటికప్పుడు తన రుచిని చాటుకుంటూనే ఉంది ఈ పువ్వు. ఫైబర్ ఎక్కువగా ఉండే క్యాలీ ఫ్లెవర్ ఆరోగ్య ప్రియుల పట్టికలో మొదటి వరుసలో ఉండాలి. ఈ ఫ్లవర్ ఫ్లేవర్స్‌ని ఎంజాయ్ చేయండి.

**పాప్‌కార్న్ క్యాలీఫ్లవర్ :** కావలసినవి: పంచదార– 4 టీ స్పూన్లుబీ ఉప్పు – టీ స్పూనుబీ కారం – టీ స్పూనుబీ పసుపు – టీ స్పూనుబీ ఉల్లి పొడి – అర టీ స్పూనుబీ వెల్లుల్లి పొడి – అర టీ స్పూనుబీ క్యాలీఫ్లవర్ – చిన్న పువ్వుబీ కుకింగ్ స్ప్రే – తగినంతబీ (ఇందులో పదార్థాలు సూపర్ మార్కెట్లలో కాని బేకరీలలో కాని దొరుకుతాయి).

**తయారీ:**ముందుగా అవెన్‌ను 400 డిగ్రీల ఫారెన్‌హీట్ దగ్గర వేడి చేసుకోవాలి బేకింగ్ షీట్ మీద అల్యూమినియం ఫాయిల్ వేయాలి ఒక పాత్రలో పంచదార, ఉప్పు, కారం, పసుపు, ఉల్లి పొడి, వెల్లుల్లి పొడి వేసి బాగా కలపాలి క్యాలీఫ్లవర్‌ను చిన్న చిన్న ముక్కలుగా తరిగి వేడి నీళ్లలో శుభ్రంగా కడిగి తడిపోయే వరకు నీడలో ఆరబెట్టాలి బేకింగ్ షీట్ మీద క్యాలీ ఫ్లవర్ తరుగు పల్చగా పరవాలి కుకింగ్ స్ప్రేను అన్నిటి మీద తేలికగా స్ప్రే చేయాలి కలిపి ఉంచుకున్న మసాలాను వీటి మీద చల్లాలి సుమారు 30 నిమిషాలు అవెన్‌లో ఉంచి తీసి వేడివేడిగా అందించాలి.

**ఆలూ గోబీ :** కావలసినవి: నూనె – టేబుల్ స్పూనుబీ జీలకర్ర – టీ స్పూనుబీ వెల్లుల్లి రేకలు – 4బీ అల్లం తురుము – టీ స్పూనుబీ బంగాళ దుంపలు –2 (ఉడికించి తొక్క తీసి, పెద్ద పెద్దబీ ముక్కలుగా కట్ చేయాలి)బీ పసుపు – అర టీ స్పూనుబీ మిరప కారం – అర టీ స్పూనుబీ జీలకర్ర పొడి – టీ స్పూనుబీ కరివేపాకు – 2 రెమ్మలుబీ ఉప్పు – తగినంతబీ క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ కొత్తిమీర తరుగు – టీ స్పూను.

**తయారీ:** బాణలిలో నూనె వేడయ్యాక జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము వేసి వేయించాలి బంగాళ దుంప ముక్కలు వేసి బాగా కలపాలి పసుపు, కారం, జీలకర్ర, గరం మసాలా, ఉప్పు, కరివేపాకు, ఆరేడు నిమిషాలు మధ్యమధ్యలో కలుపుతుండాలి

క్యాలీ ఫ్లవర్, కొత్తిమీర తరుగు జత చేసి బాగా కలపాలి మూత పెట్టి పది నిమిషాలు ఉడికించి దింపేయాలి.

**క్యాలీఫ్లవర్ ఆవకాయ** కావలసినవి: క్యాలీఫ్లవర్ తరుగు – మూడు కప్పులుబీ ఆవాలు – ఒకటిన్నర టీ స్పూన్లుబీ మెంతులు – అర టేబుల్ స్పూనుబీ నిమ్మరసం – 2 టేబుల్ స్పూన్లుబీ కారం – 100 గ్రా.బీ నువ్వుపప్పు నూనె – పావు కేజీబీ పసుపు – పావు టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ వెల్లుల్లి రెబ్బలు – 10.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా కడగాలి ఉప్పు జత చేసిన నీళ్లు గోరు వెచ్చని నీళ్లలో క్యాలీఫ్లవర్ తరుగును సుమారు పది నిమిషాలు ఉంచాక, నీళ్లను వడకట్టాలి తడి పూర్తిగా పోయేవరకు క్యాలీఫ్లవర్‌ను నీడలో ఆరబెట్టాలి బాణలిలో నూనె పోసి కాగాక, క్యాలీఫ్లవర్ తరుగు వేసి సన్న మంట మీద సుమారు ఐదు నిమిషాలు వేయించి, నూనె తీసి పక్కన ఉంచాలి (నూనెలోనే ఉంచితే ముక్కలు మెత్తబడిపోతాయి)

బాణలిలో నూనె లేకుండా మెంతులు వేయించి, చల్లారాక పొడి చేసి పక్కన ఉంచుకోవాలి ఆవాలను ఎండబెట్టి, మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి పెద్ద పాత్రలో క్యాలీఫ్లవర్ ముక్కలు, పక్కన ఉంచిన నూనె వేసి కలపాలి ఆవ పొడి, మెంతి పొడి, కారం, ఉప్పు, పసుపు, మెత్తగా చేసిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి నిమ్మరసం వేసి మరోమారు కలపాలి ˇతడి లేని జాడీలో నిల్వ చేసుకోవాలి (ఫ్రిజ్‌లోఉంచితే నెల రోజుల వరకు నిల్వ ఉంటుంది విడిగా ఉంచితే 15 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది)

వేడివేడి అన్నంలో, కమ్మటి నెయ్యితో క్యాలీఫ్లవర్ ఆవకాయ అందిస్తే రుచిగా ఉంటుంది.

**ఉల్లిపాయ క్యాలీఫ్లవర్ సూప్** కావలసినవి: రౌండ్ బ్రెడ్ – 1 స్లైసుబీ వెన్న – 2 టేబుల్ స్పూన్లు (కరిగించాలి) సూప్ కోసంబీ ఉల్లి తరుగు – కప్పుబీ క్యాలీఫ్లవర్ తరుగు – కప్పుబీ వెల్లుల్లి రెబ్బలు –2 (సన్నగా తరగాలి)బీ బటర్ లేదా ఆలివ్ ఆయిల్ – 2 టేబుల్ స్పూన్లుబీ మైదా పిండి – టేబుల్ స్పూనుబీ ఉడికించిన కూరగాయల నీళ్లు (వెజిటబుల్ స్టాక్) – 2 కప్పులుబీ పాలు– కప్పు (చిక్కటివి)బీ కుంకుమ పువ్వు – చిటికెడుబీ ఉప్పు – తగినంతబీ మిరియాల పొడి – 2 టీ స్పూన్లు.

**బ్రెడ్ బౌల్ తయారీ:** బ్రెడ్ పై భాగంలో గుండ్రంగా కట్ చేసి బౌల్ మాదిరి చేసుకోవాలి

కరిగించిన బటర్‌ను బ్రెడ్ లోపలి భాగమంతా పూతలా పూయాలి అవెన్‌ను 350 డిగ్రీల దగ్గర ప్రీహీట్ చేసి, బ్రెడ్ బౌల్స్‌ను సుమారు 20 నిమిషాలు బేక్ చేయాలి.

సూప్ తయారీ: పాన్‌లో బటర్ లేదా ఆలివ్ ఆయిల్‌ను వేడి చేసి వెల్లుల్లి రెబ్బలు వేసి కొద్ది సేపు వేయించాలిఉల్లి తరుగు, క్యాలీఫ్లవర్ తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి మైదా పిండి వేసి బాగా కలపాలిˇవెజిటబుల్ స్టాక్ జత చేసి బాగా కలపాలి పాలలో కలిపిన కుంకుమ పువ్వు, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి, మరిగాక సన్నని మంట మీద సుమారు పది నిమిషాలు ఉంచితే సూప్ బాగా చిక్కబడుతుంది సూప్‌ను బ్రెడ్ బౌల్స్‌లో వేసి వేడివేడిగా అందించాలి. (బ్రెడ్ బౌల్స్ అవసరం లేదనుకుంటే, మామూలు పాత్రలో సూప్ సర్వ్ చేసుకోవచ్చు).

**క్యాలీఫ్లవర్ పరాఠా** కావలసినవి: క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ పచ్చి మిర్చి ముద్ద – టీ స్పూనుబీ ధనియాల పొడి – టీ స్పూనుబీ ఉప్పు –తగినంతబీ నూనె –తగినంతబీ గోధుమపిండి – 3 కప్పులు.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను చిన్నచిన్న ముక్కలుగా కట్‌చేసి, గోరువెచ్చని నీటిలో పది నిమిషాలు ఉంచి తీసేయాలి తగినన్ని నీళ్లు, ఉప్పు జత చేసి మెత్తగా ఉడికించాలి

పెద్ద పాత్రలో గోధుమ పిండి, ఉడికించిన క్యాలీఫ్లవర్, పచ్చి మిర్చి ముద్ద, ధనియాల పొడి, ఉప్పు వేసి చపాతీలా కలపాలి (అవసరమనుకుంటేనే నీళ్లు జత చేయాలి) పెద్ద నిమ్మకాయ పరిమాణంలో ఉండలు చేసి పక్కన ఉంచాలి ఒక్కో ఉండను పరాఠాలా జాగ్రత్తగా ఒత్తి, పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేసి కాల్చాలి కుర్మాతో కాని, పెరుగుతో కాని తింటే రుచిగా ఉంటాయి.



**క్యాలీ ఫ్లవర్ 65 :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1 (మీడియం సైజుది)బీ కరివేపాకు – 3 రెమ్మలుబీ మైదా పిండి – 2 టేబుల్ స్పూన్లుబీ బియ్యప్పిండి – 1 టేబుల్ స్పూనుబీ కార్న్ ఫ్లోర్ – 1 టేబుల్ స్పూనుబీ మిరప కారం – 2 టీ స్పూన్లుబీ గరం మసాలా – ఒక టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ పసుపు – పావు టీ స్పూనుబీ అల్లం వెల్లుల్లి ముద్ద – రెండు టీ స్పూన్లుబీ నూనె – వేయించటానికి తగినంత.

**తయారీ:** ఒక పాత్రలో మైదా పిండి, బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్, మిరప కారం, గరం మసాలా, ఉప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి కొద్దిగా నీళ్లు జత చేసి కలపాలి క్యాలీఫ్లవర్‌ను శుభ్రం చేసి, చిన్న చిన్న ఫ్లవర్స్‌లా వచ్చేలా విడదీయాలి ఒక పాత్రలో నీళు ,, పసుపు, కొద్దిగా ఉప్పు వేసి స్టౌ మీద ఉంచి కొద్దిగా వేడయ్యాక, విడదీసిన క్యాలీఫ్లవర్‌ను అందులో వేసి కొద్దిసేపు ఉడికించి తీసేసి, కలిపి ఉంచుకున్న పిండి మిశ్రమానికి జత చేయాలి స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, కొద్దికొద్దిగా తీసుకుంటూ నూనెలో వేసి బాగా వేగాక, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి



కరివేపాకుతో అలంకరించి వేడివేడిగా సర్వ్ చేయాలిˇఅన్నం, చపాతీలలోకి మాత్రమే కాదు, స్నాక్‌లా తిన్నా కూడా రుచిగా ఉంటుంది.

**క్యాలీ ఫ్లవర్ బోండా** కావలసినవి: క్యాలీ ఫ్లవర్ – అర కేజీ (చిన్న చిన్న పువ్వులుగా విడదీసుకోవాలి)బీ సెనగ పిండి – పావు కేజీబీ బియ్యప్పిండి – 50 గ్రా.బీ పచ్చి మిర్చి – 7బీ మిరప కారం – అర టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ నూనె – 2 టేబుల్ స్పూన్లు (పిండి కలుపుకోవటానికి)బీ జీలకర్ర – అర టీ స్పూనుబీ కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్లుబీ బేకింగ్ సోడా – పావు టీ స్పూనుబీ నీళ్లు – తగినన్నిబీ నూనె – వేయించడానికి తగినంత.

**తయారీ:** పచ్చి మిరపకాయలను శుభ్రంగా కడిగి మిక్సీలో వేసుకుని మెత్తగా చేసుకోవాలిˇజీలకర్ర జత చేసి మరోమారు మిక్సీ పట్టి, ఒక ప్లేటులోకి తీసుకోవాలి క్యాలీఫ్లవర్ తరుగును ఉప్పు వేసిన గోరు వెచ్చని నీళ్లలో శుభ్రంగా కడిగి, మంచినీళ్లు జత చేసి, స్టౌ మీద ఉంచి, కొద్దిగా ఉడికించాలి ఒక పాత్రలో సెనగ పిండి, బియ్యప్పిండి, ఉప్పు వేసి బాగా కలపాలి నూనె జత చేసి మరోమారు ఉండలు లేకుండా బాగా కలపాలి తగినన్ని నీళ్లు జత చేసి బజ్జీల పిండిలా కలుపుకోవాలి మిరప కారం, పచ్చిమిర్చి ం జీలకర్ర మిశ్రమం జత చేసి మరోమారు కలపాలి చివరగా కొత్తిమీర జత చేసి మరోమారు కలిపి, మూత పెట్టి, అరగంటసేపు పక్కన ఉంచాలి స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగనివ్వాలిˇకలిపి ఉంచుకున్న పిండికి బేకింగ్ సోడా జత చేయాలి

కొద్దిగా ఉడికించుకున్న క్యాలీఫ్లవర్ ముక్కలను బొండాల మాదిరిగా పిండిలో ముంచుతూ నూనెలో వేయాలి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి సాస్, కెచప్, చట్నీలతో సర్వ్ చేయాలి.(నూనెలో వేయించినవి తిన్న తరవాత మజ్జిగ తాగితే మంచిది. నూనె పదార్థాలకు మజ్జిగ విరుగుడుగా పనిచేస్తుంది)

**గోబీ మంచూరియా :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1బీ మైదా పిండి – కప్పుబీ కార్న్ ఫ్లోర్ – కప్పుబీ పచ్చి మిర్చి – 6బీ అల్లం తురుము – టీ స్పూనుబీ వెల్లుల్లి ముద్ద – టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ ఉల్లి తరుగు – కప్పుబీ ఉడికించిన బఠాణీ – కప్పుబీ సోయా సాస్ – టీ స్పూనుబీ అజినమోటో– అర టీ స్పూనుబీ నూనె– డీప్ ఫ్రైకి సరిపడాబీ ఉల్లికాడల తరుగు – పావు కప్పు.

**తయారీ:** ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా నీళ్లతో కడిగి



చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి కొద్దిగా ఉడికించాలి మిక్సీలో పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి వేసి మెత్తగా చేయాలి

పెద్ద పాత్రలో క్యాలీ ఫ్లవర్ తరుగు, అల్లం వెల్లుల్లి పచ్చిమిర్చి ముద్ద, ఉడికించిన బఠాణీ, ఉల్లి తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి

కార్న్‌ఫ్లోర్, మైదా పిండి వేసి పకోడీల పిండిలా కలపాలి (నీళ్లు పోయకూడదు)

బాణలిలో నూనె కాగాక క్యాలీఫ్లవర్ మిశ్రమాన్ని చిన్న చిన్న మంచూరియాలుగా వేసి దోరగా వేయించి కిచెన్ న్యాప్‌కిన్ మీదకు తీసుకోవాలి వేరొక బాణలిలో కొద్దిగా నూనె వేసి కాగాక వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము, పచ్చి మిర్చి తరుగు, ఉల్లి కాడల తరుగు వేసి వేయించాలి తయారైన మంచూరియాలను వేసి అన్నీ కలిసేలా కలుపుతుండాలి

చిన్న గిన్నెలో కొద్దిగా కార్న్‌ఫ్లోర్, తగినన్ని నీళ్లు వేసి పల్చగా పిండి కలిపి, బాణలిలోని మంచూరియాల మీద వేసి కలపాలి సోయాసాస్, అజినమోటో వేసి మరోమారు కలిపి రెండు నిమిషాలలో దింపేసి, టొమాటో సాస్‌తో సర్వ్‌చేయాలి.

## ప్రత్యర్థులపై అస్త్రసన్యాస అస్త్రం

శశిథరూర్ విషయంలో కూడా కాంగ్రెస్ మంచిదే కానీ రేవంత్ కరెక్ట్ కాదన్నట్లుగా నేరుగా రాహుల్ గాంధీని ట్యాగ్ చేసి ట్వీట్లు చేశారు కేటీఆర్. కాంగ్రెస్ అగ్రనేతలు ఎప్పుడు హైదరాబాద్ లేదా తెలంగాణ పర్యటనకు వచ్చిన రేవంత్ రెడ్డి సరైనచాయిస్ కాదని చెప్పేందుకే కేటీఆర్ ప్రయత్నిస్తూ ఉంటారు. ప్రియాంకా గాంధీ యువ సంఘర్షణ సభలో పాల్గొనేందుకు హైదరాబాద్ వస్తున్న సమయంలో కేటీఆర్ మరోసారి అదే వాదన వినిపించారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ బలిదేవత అన్న వ్యక్తికే పీసీసీ చీఫ్ పదవి ఇచ్చారని, గాంధీ భవన్‌ను గాడ్సేకు అప్పగించి తన అంతానికి కాంగ్రెస్ వీలునామా రాసుకుందని అన్నారు. నిజానికి బీఆర్ఎస్ పెద్దలు తమకు ఎదురు నిలుస్తున్న నేతలపై ఇలాంటి వ్యూహమే అమలు చేస్తున్నారు. బండి సంజయ్‌ను తప్పించిన తర్వాత బీజేపీ రేసులోనుంచి పోయింది. ఒక వేల కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ ట్రాప్‌లో పడితే అసలు ఎన్నికలు లేకుండానే బీఆర్ఎస్ గెలిచేసినట్లు అవుతుంది. కానీ కేటీఆర్, బీఆర్ఎస్‌కు ఉన్నన్ని రాజకీయ తెలివితేటలు ఇతర పార్టీలకు ఉండవని అనుకోవడం అమాయకత్వమే. గ్రాండ్ ఓల్డ్ పార్టీకి రాజకీయాలు నేర్పాలనుకోవడం తాతకు దగ్గులు నేర్పడమేనన్న సెటైర్లు కాంగ్రెస్ వైపు నుంచి వస్తున్నాయి

## ఢిల్లీలో ఇండియా కూటమి కార్యాలయం

ప్రెస్ మీట్ నిర్వహించి వెల్లడించారు. కూటమికి ఇండియాగా నామకరణం చేసినట్లు పేర్కొన్న ఖర్గే ఇండియాకు అధ్యక్షుడు ఇతర నేతలకు సంబంధించిన పేర్లు, వివరాలను తదుపరి జరగనున్న ముంబై సమావేశంలో వెల్లడిస్తామని తెలిపారు. దీంతో పాటు 11 మంది సభ్యులతో కో ఆర్డినేషన్ కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కమిటీ సభ్యులు, దానికి సంబంధించిన పూర్తి వివరాలు ముంబై సమావేశంలో చర్చించి ఆ తర్వాత వెల్లడిస్తామని చెప్పారు. ముంబైలో సమావేశం అయ్యే తేదీని కూడా త్వరలోనే వెల్లడిస్తామని పేర్కొన్నారు. అటు ఇండియాకు సంబంధించి ఎన్నికల క్యాంపెయిన్ మేనేజ్‌మెంట్ కోసం దేశ రాజధాని ఢిల్లీలోక ఒక సెక్రటేరియట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఖర్గే వెల్లడించారు.రెండు రోజుల భేటీ తర్వాత విపక్ష పార్టీలకు చెందిన నేతలంతా జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొదట పాట్నాలో ఒకరోజు ప్రస్తుతం బెంగళూరులో రెండు రోజుల పాటు జరిగిన సమావేశాలు చాలా ఫలప్రదంగా సాగినట్లు నేతలు వెల్లడించారు. ఇప్పటివరకు జరిగిన చర్చల్లో చాలా సానుకూల విషయాలు చర్చకు వచ్చాయని తెలిపారు. దేశంలో మోదీ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు అనుసరిస్తున్న విధానాలు దేశాన్ని నాశనం చేసేలా, వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా ఉన్నాయని మండిపడ్డారు. వాటి అన్నింటిపై ఐక్యంగా పోరాడి వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ సర్కార్‌ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలన్నీ ఒక్కతాటిపైకి వస్తున్నాయని తెలిపారు.

## వివేకా హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

తోపాటు కలిపి వింటామని తేల్చి చెప్పింది. సెప్టెంబరు రెండోవారానికి కేసును వాయిదా వేసింది.జూన్ 30వ తేదీన దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను సీల్డ్ కవర్‌లో సమర్పించాలని సూచించింది. రెండు వారాల్లో రిప్లై పిటిషన్ దాఖలు చేయాలని.. నోటీసులపైన రిజాయిండర్లు మూడు వారాల్లో దాఖలు చేయాలని, జూన్ 30న దాఖలు చేసిన చార్జిషీట్ కాపీని తమ ముందు ఫైల్ చేయాలని ఆదేశించింది. ఈ కేసులో ఇతర ప్రతివాదులందరికీ నోటీసులు జారీచేసింది. వివేకా హత్యకేసులో కడప ఎంపీ అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై వివేకా కుమార్తె సునీతారెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అవినాష్ రెడ్డి బెయిల్ ను రద్దుచేయాలని కోరారు. సీబీఐ ఇప్పటివరకు చేసిన దర్యాప్తునకు సంబంధించిన కేసు డైరీ వివరాలను తనకు ఇవ్వాలని సునీత సుప్రీంకోర్టును కోరగా ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కీలకమైన కేసులో కేసు డైరీ వివరాలను ఇచ్చే ప్రసక్తే లేదని కోర్టు స్పష్టం చేసింది.

## చిరు వ్యాపారుల ముఖాల్లో చిరునవ్వు

15.87 లక్షలమంది చిరు వ్యాపారులకు మంచి జరిగింది. హస్త కళాకారులకూ ఈ పథకం ద్వారా మేలు జరిగింది. ఈ విడతలో 5,10,412 మందిలో 4.54 లక్షల మంది సకాలంలో రుణాలు చెల్లించి, మళ్లీ రూ.10 వేలు, ఆపైన రుణాలుగా అందుకుంటున్నారు. సకాలానికి కట్టిన వారికి ఇచ్చే రుణాలు రూ.10 వేల నుంచి రూ.13వేల వరకూ పెంచాం. ఇంతవరకూ 15.87 లక్షల మంది చిరు వ్యాపారులకు రూ. 2,955.79 కోట్ల రుణాలు ఇచ్చాం. వీరిలో తిరిగి చెల్లించి మళ్లీ మళ్లీ రుణాలు పొందిన వారు దాదాపుగా 13.29 లక్షల మంది ఉన్నారు. ఇప్పటివరకూ వీరి తరఫున ప్రభుత్వం చెల్లించిన వడ్డీ రూ.74.69 కోట్లు' అని ముఖ్యమంత్రి తెలిపారు. 'చిరు వ్యాపారులు సమాజ సేవ చేస్తున్నారు. ఒకరి మీద ఆధారపడకుండా వారు జీవనోపాధిని వారు చూసుకుంటున్నారు. అవకాశం వస్తే మరో ఒకరిద్దరికి ఉపాధి కూడా కల్పిస్తున్నారు. అందుకనే వారికి తోడుగా నిలబడాలన్న ఆలోచన వచ్చింది. చేతివృత్తుల వారికీ పథకం వర్తిస్తోంది. రూ. 10వేల రుణంతో ఈ కార్యక్రమం మొదలైతే, క్రమం తప్పకుండా చెల్లించేవారికి మరుసటి ఏడాది వేయి పెంచమని, ఆ తర్వాత ఏడాది మరో వేయి పెంచమని, రూ.13వేల వరకూ ఇవ్వమని చెప్పాం. పాదయాత్రలో స్వయంగా నేను కళ్లారా చూశారు. చిరు వ్యాపారుల కష్టాలు చూశాను. వేయి రూపాయలు రోజుకు రుణం ఇస్తే.. వంద కట్ చేసుకుని, సాయంత్రానికి మళ్లీ వేయి రూపాయలు తీసుకునే పరిస్థితులు ఉండేవి. అలాంటి వారికి వ్యాపారాలు చేసుకోవడం చాలా ఇబ్బందిగా ఉండేది. పెట్టుబడి వారికి పుట్టేది కాదు. రూ. 10ల వడ్డీకి కూడా రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితులు ఉండేవి. ఈ పరిస్థితులన్నీ మార్చాలన్న ఉద్దేశంతో జగనన్న తోడు పథకం పుట్టింది. జగనన్న తోడు ద్వారా లబ్ధిపొందిన వారిలో 80శాతం అక్క చెల్లెమ్మలే. లబ్ధిదారుల్లో 80 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన వారే ఉన్నారు. సామాజికంగా అట్టడుగున్న ఉన్న వారికి ఈ పథకం ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నాను. ఎవరికైనా ఈ పథకం వర్తించని పరిస్థితి ఉంటే వెంటనే సచివాలయ వ్యవస్థను సంప్రదించండి. అక్కడున్న సిబ్బంది మీకు తోడుగా నిలుస్తారు. వాలంటీర్లను కోరినా వారు దరఖాస్తు చేయడంలో మీకు తోడుగా నిలుస్తారు. ఏ ఒక్కరూ కూడా మిగిలిపోకూడదు, ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే ప్రభుత్వం తపన పడుతోంది' అని వ్యాఖ్యానించారు.

## తొలిసారి గాంధీభవన్‌కు పొంగులేటి

పొంగులేటికి రేవంత్ రెడ్డి శాలువా కప్పి సత్కరించారు. పూలబొకే ఇచ్చి ఆహ్వానం పలికారు. పొంగులేటి రాకతో గాంధీ భవన్ లో కాసేపు సందడి నెలకొంది. అనంతరం రేవంత్ రెడ్డితో పొంగులేటి భేటీ అయ్యారు. ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి, వచ్చే ఎన్నికల కోసం పార్టీని ఎలా ముందుకు తీసుకు వెళ్లాలనే విషయంపై చర్చించినట్లు సమాచారం. ప్రచార కమిటీ కో చైర్మన్ బాధ్యతలు ఇచ్చినందుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. ఏఐసీసీ, పీసీసీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. 'పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి కష్టపడి పనిచేస్తాను. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా ఆశించిన స్థాయిలో రాష్ట్రంలో అభివృద్ధి జరగడం లేదు. కల్వకుంట్ల కుటుంబం రాజులు పాలిస్తున్నారు. హామీ తప్పా అమలు చేయడం లేదు. పథకాలను లాంచింగ్ చేయడం తప్పా అమలు చేయడం లేదు. కేసీఆర్ పాలన వల్ల తెలంగాణ ప్రజలకు ఒరిగింది ఏమి లేదు. అధికార మదంతో బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. సోనియా తెలంగాణ ఇవ్వకుంటే కల్వకుంట కుటుంబం ఎక్కడ ఉండేది. కేసీఆర్ దీక్ష చేస్తేనే రాష్ట్రం వచ్చిందా.. రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి రెండు సార్లు అధికారంలోకి వచ్చారు. రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు కేసీఆర్. ఆచరణకు, అమలుకు సాధ్యమైన హామీలనే కాంగ్రెస్ ఇస్తుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అన్నింటిని కచ్చితంగా అమలు చేస్తుంది' అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలపైనా స్పందించిన పొంగులేటి.. బీఆర్ఎస్ రాజకీయ కక్ష సాధింపులకు దిగుతోందని అన్నారు. 'నేను 20 గుంటల భూమి కబ్జా చేసానంటే ఎవరైనా నమ్ముతారా. నాపై బురదజల్లే ప్రయత్నం జరుగుతుంది. నేను న్యాయస్థానాన్ని ఆశ్రయించా. నేను కబ్జా చేసినట్లు తెలితే నా భూమి మొత్తం రాసిస్తా, యస్.ఆర్ గార్డెన్ పడగొట్టాలని చూశారు. యస్.ఆర్ గార్డెన్ కట్టి 13 సంవత్సరాలు అయింది. అప్పుడే ఎందుకు సర్వే చేయలేదు. రాజకీయ కక్ష సాధింపులకు బీఆర్ఎస్ దిగుతోంది. బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఒకలా పార్టీ మారాక ఇప్పుడు ఒకలా ఉంటుంది. కాంగ్రెస్ పై బీఆర్ఎస్ విమర్శల దాడి పెరిగిందంటేనే.. కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందని అర్థం' అని పొంగులేటి వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ను ఓడించి తీరుతామంటూ పొంగులేటి మరోసారి ఉద్ఘాటించారు.

## పొత్తులపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఎన్డీయే సమావేశానికి హాజరవడానికి జనసేనాని పవన్ కల్యాణ్ ఢిల్లీకి వెళ్లిన సంగతి తెలిసిందే. హస్తినలో ఓ జాతీయ మీడియాతో ఆయన మాట్లాడుతూ పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి పోటీ చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఎవరు అవుతారనేది ఎన్నికల ఫలితాలను బట్టి నిర్ణయిస్తామని చెప్పారు. సీఎం ఎవరు కావాలనేది ప్రజలు నిర్ణయిస్తారని తెలిపారు. తమకు అండగా ఉండే వారినే ప్రజలు కోరుకుంటారని చెప్పారు.

ముఖ్యమంత్రి పదవి తనకు ముఖ్యం కాదని వైసీపీని గద్దె దించడమే తన లక్ష్యమని అన్నారు. జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు అందరం కలిసి పోరాడాలని చెప్పారు. పవన్ తాజా వ్యాఖ్యలతో ఏపీలో పొత్తులపై చాలా వరకు క్లారిటీ వచ్చినట్టయింది. టీడీపీతో కలిసి పోటీ చేస్తామనే విషయాన్ని ఇప్పటి వరకు పవన్ ప్రకటించని సంగతి తెలిసిందే. అయితే, ఢిల్లీ వేదికగా పొత్తుపై స్పష్టమైన సంకేతాలు ఇవ్వడంతో ఏపీ రాజకీయాలు శరవేగంగా మారిపోయే పరిస్థితి ఉంది. మూడు పార్టీలు కలిసి బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## ఎకరం రూ.50 కోట్ల విలువైన భూమి రూ.3.41కోట్లకే?

ప్రభుత్వంతో పాటు బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీచేసింది. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. కోకాపేటలో బీఆర్ఎస్ పార్టీకి 11 ఎకరాలు కేటాయిస్తూ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కేబినెట్ నిర్ణయం మేరకు ఆ స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీకి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీనికి సంబంధించిన జీవోను గోప్యంగా ఉంచారు. దీంతో హైదరాబాద్‌కు చెందిన ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రధాన కార్యదర్శి పద్మనాభరెడ్డి హైకోర్టులో ఇటీవల ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. కోకాపేటలో ప్రస్తుతం మార్కెట్ ధర ఒక్కో ఎకరానికి సగటున రూ. 50 కోట్లు పలుకుతుందని ప్రభుత్వం మాత్రం బీఆర్ఎస్ పార్టీకి ఎకరానికి రూ. 3.41 కోట్లకే కట్టబెట్టిందని పిల్‌లో పేర్కొన్నారు. భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో సైతం పబ్లిక్ డొమెయిన్‌లో పెట్టకుండా గోప్యంగానే ఉంచారన్నారు. ప్రభుత్వానికి చెందిన స్థలాన్ని పార్టీ అవసరాల కోసం ఇవ్వడాన్ని ఫోరం తప్పుపట్టింది. ఈ పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు ధర్మాసనం మంగళవారం విచారించింది. అటు ప్రభుత్వానికి, ఇటు బీఆర్ఎస్ పార్టీకి నోటీసులు జారీచేసింది. కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేసి వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశాల్లో పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను ఆగస్టు 16వ తేదీకి వాయిదా వేసింది. ఆలోగా ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీ కౌంటర్ అఫిడవిట్లను సమర్పించాలని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

## బీఆర్ఎస్‌కు తీగల కృష్ణారెడ్డి గుడ్‌బై.?

ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కూడా కారు దిగి కాంగ్రెస్‌లో చేరనున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం తీగల కృష్ణారెడ్డి కోడలు అనితా రెడ్డి రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా ఉండగా ఇద్దరు కలిసి హస్తం దోస్తీకి సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో తీగల కృష్ణారెడ్డి భేటీ అయ్యారు కూడా. ఈ సమావేశంతో తీగల ఫ్యామిలీ కాంగ్రెస్‌లో చేసేందుకు నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. టీడీపీతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన తీగల కృష్ణారెడ్డి హైదరాబాద్ నగర మేయర్‌గా పనిచేశారు. అనంతరం హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గానూ పనిచేశారు. హైదరాబాద్ నగర అధ్యక్షుడిగా పనిచేసిన తీగల కృష్ణారెడ్డి 2009లో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఏర్పడినప్పుడు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి సబితా ఇంద్రారెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. మళ్లీ 2014లో టీడీపీ తరపునే పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి మీద విజయం సాధించారు. ఆ తర్వాత టీఆర్ఎస్‌లో చేరిన తీగల.. 2018లో మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన సబితా ఇంద్రారెడ్డి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్‌ను వీడి కారు ఎక్కటం మంత్రి కావటం మనకు తెలిసిందే.ఇదిలా ఉంటే గత స్థానిక సంస్థల ఎన్నికల్లో తీగల కృష్ణారెడ్డి కోడలు అనితారెడ్డి మహేశ్వరం జడ్పీటీసీగా గెలిచి, రంగారెడ్డి జడ్పీ ఛైర్‌పర్సన్ అయ్యారు. కాగా సబితా ఇంద్రారెడ్డి, తీగల కృష్ణారెడ్డి ఇద్దరు బలమైన నేతలే కావటం ఇద్దరూ కూడా ఒకే పార్టీలో ఉండటంతో ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ క్రమంలోనే వచ్చే ఎన్నికల్లో మళ్లీ సిట్టింగులకే టికెట్ ఇస్తామన్న సంకేతాలు పార్టీ అధిష్ఠానం ఇవ్వటంతో పార్టీలో తనకు ఎలాంటి ప్రాధాన్యత ఉండపోవచ్చని తీగల భావించినట్టు తెలుస్తోంది. దీంతో పార్టీ మారటమే మేలని నిర్ణయించుకున్న తీగల అందుకు కాంగ్రెస్ అయితేనే కరెక్టని నిశ్చయించుకున్నట్టు సమాచారం. తన కోడలితో కలిసి నేడో రేపో పార్టీలో అధికారికంగా చేరనున్నట్టు తెలుస్తోంది. కాగా ఇప్పటికే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు లాంటి కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరగా ఇప్పుడు తీగల కృష్ణారెడ్డి కూడా చేరటంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో చర్చ మొదలైంది.

## పథకానికి పంగనామాలు, రైతులకు ఎగనామాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాళేశ్వరం ప్రాజెక్టు, రైతు రుణమాఫీ విషయంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ పై విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కోటి ఎకరాల మాగాణికి నీళ్లిచ్చామని దొర చెప్తుంటే సాగుకు చుక్క నీరు లేక కాలువల పొంటే బోర్లు వేసుకొనే దుస్థితి రైతులదని అన్నారు. మండుటెండల్లో మత్తడి పారుతుందని కేసీఆర్ దొంగ పండుగలు చేస్తుంటే నారుమడికైనా కాసిన్ని నీళ్ళు లేవనేది రైతుల వాదన అని అన్నారు. "9 ఏండ్లలో ఉన్న బోర్లకు అదనంగా 15 లక్షల కొత్త బోర్లు పడ్డాయంటే దొర గారి డ్రీమ్డ్ ప్రాజెక్ట్ పని తీరు చెప్పనక్కర్లే. మసి పూసి మారేడు కాయ చేసినట్లు కేసీఆర్ కట్టిన కాళేశ్వరం "గోదారి నీళ్లను గోదారిలో ఎత్తిపోయడానికే". 38 వేల కోట్లతో మహానేత కట్టాలనుకున్న తెలంగాణ జీవధార ప్రాణహిత – చేవెళ్లను రీడిజైన్ చేసి కల్వకుంట్ల కుటుంబానికి కమీషన్ల ధారగా మార్చాడు. కోటి ఎకరాల పేరుతో కోటి భ్రమలే తప్పా లక్ష ఎకరాలకు దిక్కులేదు. లక్ష 51 వేల కోట్లతో ప్రపంచం గర్వించే ప్రాజెక్ట్ కట్టి ఫామ్ హౌజ్ కి తప్ప తెలంగాణ మాగాణికి పారింది లేదు. బోరు ఉంటే సాగు లేకుంటే పడావులా ఉంది తెలంగాణ వ్యవసాయం. పనికి రాని ప్రాజెక్టులకు వేల కోట్లు కరెంట్ బిల్లులు కట్టే దొర గారు రైతులకు సరిపడా కరెంట్ మాత్రం ఇవ్వరు. కాలువల్లో నీళ్ళు రావు. బోర్లు నడవవు. పంటల్ని ఎండబెట్టి రైతుల్ని రోడ్లపైకి ఈడ్చి పట్టుమని 8 గంటలు ఇయ్యలేనోళ్ళు 24 గంటలు ఇస్తున్నం అంటుంటే దెయ్యాలు వేదాలు పలికినట్లుంది. 24 గంటల ఉచిత విద్యుత్ అబద్ధం అనడానికి ట్రాన్స్ కో,జెన్కో సీఎండీ చేసిన వ్యాఖ్యలే నిదర్శనం. రైతు రుణమాఫీపై దొర గారిది పూటకో మాట, రోజుకో వేషం.నమ్మి ఓటేస్తే పథకానికే పంగనామాలు పెట్టి, రైతులకు ఎగనామం పెట్టిన మోసగాడు కేసీఆర్.లక్ష మాఫీకి 4 ఏళ్లుగా లక్ష మాటలు చెప్పిండే తప్ప లక్ష్యం మాత్రం నెరవేర్చలే. మాట తప్పం, మడమ తిప్పం..ఆరు నూరైనా, నూరు ఆరైనా,మాట ఇస్తే తల నరుక్కుంటం అంటూ రుణమాఫీపై చేసిన వాగ్దానాలు దొర గడప దాటలే.రైతులకు రుణాలు మాఫీ కాలే. కేసీఆర్ బూటకపు హామీని నమ్మి ఓటేసిన పాపానికి రైతన్న బ్యాంకుల దగ్గర దోషిలా నిలబడ్డడు.నోటీసుల మీద నోటీసులు అందుకుంటున్నడు. దేశ చరిత్రలోనే అన్నం పెట్టే రైతన్నకు "డీ ఫాల్టర్" అనే ముద్ర వేసిన పాపం ద్రోహి కేసీఆర్ కే దక్కింది. రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు రైతుల ఇండ్ల మీద పడుతున్నా రైతు బంధు పైసలను వడ్డీల కింద జమ చేసుకుంటున్నా 20 లక్షల అకౌంట్లను ఫ్రీజ్ చేసినా రోడ్ల మీద పడి రైతులు ఆందోళనలు చేస్తున్నా కేసీఆర్ కు కనీసం చీమ కుట్టినట్టైనా లేదు.కరోనా పేరు చెప్పి రైతులకు చెల్లించాల్సిన 6 వేల కోట్లకే 60 కష్టాలు చెప్పే దొరలకు కాళేశ్వరం కట్టడానికి లక్ష కోట్లు ఎక్కడ నుంచి వచ్చినయ్.? అప్పు తెచ్చిన 5 లక్షల కోట్లు ఎక్కడ పోయినయ్.? విలాసాలకు,కొత్త భవనాలకు వందల కోట్లు ఎక్కడియ్.? 35 వేల ఎకరాలు అమ్మిన సొమ్ము ఎక్కడ పెట్టినట్లు.? కరోనా కష్టకాలమే అయితే బీఆర్ఎస్ అకౌంట్లో 12 వందల కోట్లు ఎట్లొచ్చినయ్.? పథకాలకు నిధులు ఉండవ్ కానీ దేశ రాజకీయాలకు ఫండింగ్ చేసేంత సొమ్ము కేసీఆర్ దగ్గర ఉంటది.దీన్నే అంటారు బంగారు తెలంగాణ.ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో గుంజుకోవడమే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్.మాట మీద నిలబడే దమ్ము కేసీఆర్ కు ఉంటే తక్షణం 31 లక్షల మంది రైతులకు లక్ష లోపు రుణాలు మాఫీ చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తోంది" వైఎస్ షర్మిల ట్వీట్లు చేశారు.

## ప్రతిపక్షంలో ఉండి విదేశీ శక్తుల సహకారం తీసుకోలేదు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఎన్డీయే వచ్చే ఎన్నికల్లో మూడోసారి గెలుస్తుందని, అదే సమయంలో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలోని ది అశోక్ హోటల్‌లో జరిగిన ఎన్డీయే సమావేశంలో మోదీ మాట్లాడుతూ ఎన్డీయే అంటే న్యూ ఇండియా, డెవలప్‌మెంట్, ఆస్పిరేషన్ అన్నారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే ఓటు షేర్ 50 శాతాన్ని దాటాలన్నారు. ఎన్డీయే అంటే ప్రజల కోసం పని చేసే కూటమి అన్నారు. దేశం, దేశ భద్రత, అభివృద్ధి, సాధికారత ఇవే ఎన్డీయే ప్రాథమిక ప్రాధాన్యతా అంశాలు అన్నారు. మనం ప్రతిపక్షంలో ఉన్న సమయంలోను సానుకూల రాజకీయాలు చేశామన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించేందుకు మనం ఎప్పుడు కూడా విదేశీ శక్తుల సహకారం తీసుకోలేదని ప్రతిపక్షాలను ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశారు. తామూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అభివృద్ధికి అడ్డుపడలేదని, అడ్డంకిగా మారలేదన్నారు. రాజకీయాల్లో పోటీతత్వం ఉండాలి కానీ శత్రుత్వం ఉండరాదన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న ప్రతిపక్షం నిత్యం తనను తిట్టేందుకే శక్తిని ఉపయోగిస్తోందన్నారు. తాము రాజకీయాలకు అతీతంగా దేశం కోసం చూస్తామన్నారు. ఎన్డీయే హయాంలోనే ప్రణబ్ ముఖర్జీకి భారతరత్న ఇచ్చిందన్నారు. శరద్ పవార్, ములాయం సింగ్ యాదవ్, గులాం నబీ ఆజాద్, ముజఫర్ బేగ్ తదితరులకు పద్మ అవార్డులు ఇచ్చామని గుర్తు చేశారు. ఈ నేతలు అందరూ బీజేపీతో లేదా ఎన్డీయేలో లేరని, ప్రతిపక్ష పార్టీలకు చెందినవారని తెలిపారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వం చేసిన అవినీతిని, అక్రమాలను ప్రజల ముందుకు తీసుకువచ్చామని, కానీ ప్రజాభిప్రాయాన్ని ఎప్పుడూ అగౌరవపరచలేదన్నారు. ఎన్డీయే ఏర్పాటై పాతిక సంవత్సరాలు గడిచిందని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిందన్నారు. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ నినాదంతోనే ఎన్డీయే ముందుకు సాగిందన్నారు. ఎన్డీయేతో కలిసి వచ్చిన ప్రతి పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.

దేశ ప్రగతిని మార్చడంలో ఎన్డీయే కీలక భూమిక పోషించిందని, మిత్రపక్షాలు కూడా వివిధ రకాలుగా ఎన్డీయేకు మద్దతిచ్చాయన్నారు. 2014, 2019లలో బీజేపీకి అత్యధిక సీట్లు వచ్చినప్పటికీ కూటమిలోని పార్టీలతో కలిసి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. పేదలకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చినప్పుడు, భవిష్యత్తు తరాలకు భద్రత కల్పిస్తామని, ఎన్డీఏ పథకాలు పేదరికం అనే దుర్మార్గపు చక్రాన్ని ఛేదించాయన్నారు. తాను మధ్యప్రదేశ్ లోని గిరిజన గ్రామానికి వెళ్లి గిరిజన మహిళలను కలిశానని, అప్పుడు వారు తనతో ఓ మాట చెప్పారని స్వయం సహాయక బృందాల సహాయంతో లక్షాధికారి అయినట్లు చెప్పారన్నారు. కేరళలో కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లు పోటీ పడతారని, బెంగళూరులో ఒకరినొకరు కౌగిలించుకుంటారని ఎద్దేవా చేశారు. ప్రతికూలతతో నిర్మించబడిన పొత్తులు ఎన్నడూ గెలుపును ఇవ్వవని ప్రతిపక్షాలను ఉద్దేశించి అన్నారు. ప్రతిపక్ష కూటమి ఇండియా పేరు పలకకుండా ఒక కూటమిలోని వారంతా వంశపారంపర్యంగా, అవినీతితో ఉంటే దేశం నష్టపోతుందని హెచ్చరించారు. ప్రతిపక్షాలు ఇండియా అంటే ప్రధాని మోదీ భారత్ అంటూ కౌంటర్ ఇచ్చారు. విపక్ష ఇండియా కూటమిని భారత్ ఓడిస్తుందన్నారు.

## ఆశావర్కర్స్‌కు పనిభారాన్ని తగ్గించాలి

**శ్రీకాకుళం** ఆశా వర్కర్స్ కు సంబంధం లేని పనులు చేయించడం ఆపాలని, పనిభారం తగ్గించాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.నాగమణి, సిఐటియు జిల్లా అధ్యక్షులుసి.హెచ్.అమ్మన్నాయుడు ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డి.ధనలక్ష్మి, జి.అమరావతి డిమాండ్ చేసారు. ఆశావర్కర్స్ కు పనిభారాన్ని తగ్గించాలని, సంబంధం లేని పనులు చేయించరాదని, ఆన్లైన్ వర్క్ భారాన్ని తగ్గించాలని, ఆన్లైన్ లేదా రికార్డ్స్ వర్క్ ఏదైనా ఒకపని ఒక్కసారి మాత్రమే చేయించాలని, అధికారుల బెదిరింపులు, వేధింపులు ఆపాలని, నాణ్యమైన సెల్ ఫోన్స్, 4జి సిమ్స్ ఇవ్వాలని, మొబైల్ యాప్ లపై శిక్షణ ఇవ్వాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్ వెంటనే అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాకుళం డిఎం ఒ హెచ్ఓ కార్యాలయం వద్ద రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా వర్షాన్ని, అధికారుల బెదిరింపులు సైతం లెక్కచేయకుండా ఆశావర్కర్స్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లు ధర్నాకు హజరైతే మెమోలు ఇస్తామని అధికారులు బెదిరించడాన్ని తీవ్రంగాఖండించారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా వర్కర్లపై పని భారాన్ని పెంచిందని విమర్శించారు. 24 గంటలు చాకిరీ చేయిస్తున్నారని, సిబ్బంది. చేయాల్సిన అనేక రకాల పనులు బెదిరించి వేధించి ఆశాలతో చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. పని చేయని సెల్ ఫోన్స్, 2జి సిమ్స్ ఇచ్చి 14 రకాల యాప్ లను డౌన్లోడ్ చేయాలని, ఉదయం ఈ ఆశా యాప్ లో లాగిన్ అవ్వాలని, సాయంత్రము 6 గంటలకు లాగ్ అవుట్ అవ్వాలని హుకుం జారీ చేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్వర్క్ లేకపోయినా ఫోన్లు పనిచేయకపోయినా ఆశా వర్కర్నే బాధ్యుల్ని చేస్తూ నిందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు పనిచేయకపోతే సొంత ఫోన్లు కొని పని చేయాలని లేకుంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించడం ప్రభుత్వ దుర్మార్గానికి నిదర్శనమని అన్నారు. ఆన్ లైన్ వర్క్ తో పాటు సొంత డబ్బులతో 26 రకాల రికార్డ్స్ కొని వ్రాయాలని హింసిస్తున్నారని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్, సచివాలయాలలో రోజంతా కూర్చోబెట్టడం, రిజిస్టర్ లో సంతకాలు చేయాలని మిగిలిన సమయంలో ఫీల్డ్ లోకి వెళ్లాలని ఎన్.హెచ్.ఎమ్ నిబంధనలకు భిన్నంగా వ్యవహరిస్తు ఆశాలను తీవ్రమైన ఒత్తిడికి ప్రభుత్వం గురిచేస్తుంది. భోజనానికి సహితం ఇంటికి వెళ్లనీయకుండ ఆశాలతో అడ్డమైన చాకిరీ చేయిస్తున్నారు. ప్రభుత్వ ఒత్తిడికి తట్టుకోలేక ఆశావర్కర్స్ తీవ్ర మానసిక ఆందోళనకు గురై ఈ మధ్యకాలంలో అనేకమంది గుండెపోటుతో అకాల మరణానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రభుత్వ సెలవులు లేని కారణంగా ఆశావర్కర్ కు ఒకరోజు లేదా ఒక గంట పర్మిషన్ కోసం అధికారులు దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తుంది. సచివాలయాలు, ఉప కేంద్రాలలో ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు కూర్చోబెట్టడం ఆపాలని, రిజిస్టర్ లో ప్రతిరోజు సంతకాలు చేయటం ఆపాలని, పి.హెచ్.సికి పిలిపించిన ప్రతి సందర్భంలోనూ టిఎ, డిఎ లు ఇవ్వాలని డిమాండ్ వేసారు. ఆశా వర్కర్ లేదా వారి కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలైనా అధికారులు పర్మిషన్ ఇవ్వకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. గర్భవతులుగా, బాలింతలుగా వున్న ఆశావర్కర్స్ కూడా సెలవులు ఇవ్వక పోవటం ఈ ప్రభుత్వానికి మాతా శిశు సంక్షేమం పట్ల వున్న చిత్త శుద్ధి తేట తెల్లం అవుతుంది. ప్రభుత్వ సెలవులతో పాటు మెడికల్ లీవ్స్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేసారు. అర్ధంతరంగా ప్రాణాలు పోతున్న ఆశాలకు ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయటం లేదు. ఏ కారణం లతో ఆశా వర్కర్స్ మరణించినా 10 లక్షల గ్రుపు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. ఆశా వర్కర్స్ కు అధికారుల బెదిరింపులు, వేధింపులు ఆపాలని డిమాండ్ చేసారు. ఆన్లైన్ వర్క్ పై శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఆశా వర్కర్స్ కు గ్రాట్యూటీ ఇవ్వకుండా రిటైర్మెంట్ చేస్తున్నారని గ్రాట్యూటీ ఇవ్వాలని, పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేసారు. ధర్నా అనంతరం డిఎండహెచ్ఓ బి.మీనాక్షికి వినతిపత్రం అందజేసారు. ఎన్.సి.డి.సి సర్వే ఆశాలు చేయనవసరం లేదని అధికారులకు ఆదేశాలు ఇస్తామని డిఎండహెచ్ఓ తెలిపారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వి.రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కె.సూరయ్య ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు డి.ధనలక్ష్మి, జి.అమరావతి, డి.దమయంతి, జి.పార్వతీ, కె.అన్నపూర్ణ, ఎస్.సుధ, పి.ధనలక్ష్మి, ఎస్.గౌరమ్మ, సి.హెచత.లక్ష్మి, కె.కాంతమ్మ, ఆర్.సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం జీడికి మాత్రం ధర కల్పించాలి

**పలాస** రాష్ట్ర ప్రభుత్వం జీడికి మద్దతు ప్రకటించి ఆర్బికేల ద్వారా కొనుగోలు చేయాలని లేకపోతే జులై 28వ తేదీన 24 గంటల జీడి దీక్షలు చేస్తామని రైతు సంఘం రాష్ట్ర హకోర్టులో పూర్వ కార్యదర్శి బి. తులసీదాస్ హెచ్చరించారు. జీడి పంటకు మద్దతు ధర కల్పించాలని రైతు భరోసా కేంద్రాల ద్వారా జీడి పంటను కొనుగోలు చేయాలని జూలై 14 నుండి 17 వరకు ఆంధ్రప్రదేశ్ సంఘం ఆధ్వర్యంలో జీడి గ్రామాల్లో పర్యటించి అనంతరం జీడి రైతు సంఘం శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ అధ్యక్షతన కాశీబుగ్గ సంత మైదానంలో జరిగిన మహాధర్నా నిర్వహించారు. ధర్నా ప్రారంభించిన కొద్దిసేపటికి వర్షం కురుస్తున్నరు కొనసాగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జీడి యాజమాన్యాలు రైతన్నను తీవ్రంగా దోచుకుంటున్నాయని ఆరోపించారు. 2019 నుంచి అన్ని వస్తువులు ధరలు 100 నుండి 150 శాతం పెరిగితే జీడిపిక్కల ధర 100% తగ్గిందని ఆరోపించారు జీడిపప్పు ధర ఆకాశాన్ని అంటుతుంటే జీడి పిక్క ధర పాతాళంకి వెళ్ళిపోయిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సమస్య పట్టదా అని ఆయన ప్రశ్నించారు స్థానిక మంత్రి సీదిరి అప్పలరాజు మరియు జిల్లా మంత్రులకు స్పీకర్ ఈ సమస్య పట్టదా అని ప్రశ్నించారు జీడి రైతాంగానికి గిట్టుబాటు ధర ప్రభుత్వం ప్రకటించే వరకు రైతాంగం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సూర్యనారాయణ,కే.మోహనరావు మాట్లాడుతూ జీడి రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్ర దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాల్లో రైతాంగం అప్పులు చేసి ఆరుగాలం కాపుకాసి పంటలు పండిస్తే వ్యాపారులు గిట్టుబాటు ధర ఇవ్వకుండా దోపిడీ చేస్తున్నారని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం విత్తనం నుండి విక్రయం వరకు కొనుగోలు చేస్తామని చెప్పి జీడిపంటను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు 80 కేజీలు జీడి బస్తాకు 16 వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వమే ఆర్ బి కే ల ద్వారా కొనుగోలు చేయాలని జీడి పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు జిల్లా కన్వీనర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందని ఆయన అన్నారు జీడి గిట్టుబాటు దశలవారీగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ మహాధర్నాలో కళాకారులు ఆటపాటలతో ఆహుతుల్ని ఆకట్టుకున్నారు

## రెడ్ అలెర్ట్..

హైదరాబాద్ సహా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు.. కొన్ని జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలుండాగా మరికొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ కూడా ఉందని నాగరత్న తెలంపారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రవ్యాప్తంగా రెడ్ అలర్ట్ జారీ చేసినట్టు తెలిపారు. అయితే. ఒడిశాతో పాటు దాన్ని ఆనుకుని ఉన్న జార?ండ్ ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని దీనికి అనుబంధంగా 7.6 కిలోమీటర్ల ఎత్తున ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నట్టు నాగరత్న వివరించారు. ఈ అవర్తనం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో అనేక చోట్ల మూడు రోజుల పాటు.. తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు, భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని తెలిపారు.

ఒకటీ రెండు జిల్లాలో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కూడా కురిసే ఛాన్స్ ఉందన్నారు. మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, ఖమ్మం జిల్లాలో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. సిద్దిపేట, జనగామ, నిజామాబాద్, పెద్దపల్లి, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి ప్రాంతాల్లో భారీ వర్ష సూచనలు కనిపిస్తున్నాయని నాగరత్న పేర్కొన్నారు.ఈ ఉపరితల ఆవర్తనం భూమికి దగ్గరగా వచ్చే అవకాశం ఉండటంతో.. తెలంగాణలోని పశ్చిమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్సు కనిపిస్తోంది. మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, కామారెడ్డి ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుస్తోంది. నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లోని ఒకటీ రెండు చోట్లలో అతి భారీ వర్షాలు నమోదయ్యే ఛాన్స్ ఉంది.

మిగితా చోట్లలో కూడా కొన్ని చోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు, మరికొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. ఇదిలా ఉంటే.. ఉత్తర జిల్లాల్లో కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. హైదరాబాద్ పరిసర జిల్లాల్లో కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే ఛాన్సులున్నాయని వాతావరణ శాఖ అధికారుల చెప్తున్నారు. ఇక హైదరాబాద్ నగరంలోనూ ఎడతెరపిలేని వర్షాలతో పాటు అప్పుడప్పుడు భారీ నుంచి వేగవంతమైన జల్లులు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే.. మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, ఖమ్మం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్టు తెలుస్తోంది. మిగతా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్‌కు కూడా ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# బేబీ సక్సెస్ బేబీకి హెల్ప్ అవుతుందా..

- ఈ తెలుగు అమ్మాయి బిజీ అవుతుందా..?



తెలుగు ఇండస్ట్రీలో తెలుగమ్మాయిలకు అవకాశాలు రావు.. కొన్ని సంవత్సరాలుగా టాలీవుడ్‌పై ఉన్న కంప్లైంట్ ఇది. ఒకప్పుడు ఎంతోమంది తెలుగు హీరోయిన్స్ ఇండస్ట్రీని కొన్ని సంవత్సరాల పాటు ఏలారు. కానీ ఇప్పటి అమ్మాయిలకు ఎందుకు అవకాశాలు రావడం లేదు అంటూ చాలామంది ప్రశ్నిస్తున్నారు. అసలు మన అమ్మాయిలు కనీసం ఆడిషన్స్‌కు కూడా రావడం లేదు అనేది దర్శక నిర్మాతలు చెప్తున్న మాట. అలాంటప్పుడు అవకాశాలు ఎలా వస్తాయి అంటూ వాళ్లు ప్రశ్నిస్తున్నారు. దీనికి సమాధానం మన తెలుగు అమ్మాయిల నుంచి మరోరకంగా వస్తుంది. ఇక్కడ ఇండస్ట్రీలో తెలుగమ్మాయి అనే టాగ్ లైన్ పడితే అవకాశాలు ఇవ్వరని చెప్తున్నారు.

ఇదే మాట గతంలో బిందు మాధవి, ఈషా రెబ్బా లాంటి వాళ్లు ఓపెన్ గా చెప్పారు. అన్నట్టుగానే వాళ్లకు తెలుగు కంటే మిగిలిన ఇండస్ట్రీల్లో ఎక్కువగా అవకాశాలు వచ్చాయి. తాజాగా బేబీ సినిమాతో సెన్సేషనల్ ఎంట్రీ ఇచ్చింది వైష్ణవి చైతన్య. యూట్యూబ్ లో ఇన్ని రోజులు వెబ్ సిరీస్ లు చేసుకున్న ఈ అమ్మాయికి బేబీ ఊహించని లాంచింగ్ ప్యాడ్ అయింది. చాలామంది హీరోయిన్లు కలలు కనే పాత్ర ఇది. మొదటి సినిమాతోనే ఎన్నో ఎమోషన్స్ కలగలిపిన పాత్రను సాయి రాజేశ్ ఈమెను నమ్మి ఇచ్చాడు. దానికి 100% న్యాయం చేసింది వైష్ణవి చైతన్య. బేబీ సినిమా విజయంలో ఈమె పాత్ర మరువలేం. ముఖ్యంగా నిజమైన ప్రేమకు, మోహానికి మధ్య పడి నలిగిపోయే పాత్రకు ప్రాణం పోసింది వైష్ణవి. చాలా తక్కువ టైంలో ఇలాంటి ఒక క్యారెక్టర్ హీరోయిన్‌కు రావడం నిజంగానే అదృష్టం.. అందులోనూ తెలుగమ్మాయి కావడం మరో అరుదైన విషయం. ఇక్కడ వరకు అంతా బాగానే ఉంది.. కానీ వైష్ణవి చైతన్యకు ఇకపై కూడా అవకాశాలు వస్తాయా రావా అనేది మిలియన్ డాలర్ ప్రశ్న. ఎందుకంటే గతంలో సింగిల్ సినిమాతో వండర్స్ చేసిన తెలుగు అమ్మాయిలు చాలా మంది ఉన్నారు. కానీ వాళ్లు ఒక్క సినిమాతోనే కనుమరుగైపోయారు. ఆ తర్వాత కొన్ని సినిమాలు చూసినా కూడా ఎవరు గుర్తించలేదు.. గుర్తుపట్టలేదు కూడా. ఇప్పుడు వైష్ణవి చైతన్య కూడా ఆ లిస్టులోకి వెళ్లిపోతుందా లేదంటే.. ప్రత్యేకమైన స్థానం సంపాదించుకొని ఇటు గ్లామర్ తో పాటు.. అటు పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ క్యారెక్టర్స్ చేస్తూ తనదైన ముద్ర వేస్తుందా అనేది చూడాలి.



# ఓ అద్భుతాన్ని చూడబోతున్నారు..

## నిధి అగర్వాల్ ఇంట్రెస్టింగ్ పోస్టు

'హరిహర వీరమల్లు' చిత్రంలో అగ్ర హీరో పవన్‌కల్యాణ్ సరసన నటిస్తున్నది బెంగళూరు సోయగం నిధి అగర్వాల్. తాజాగా ఈ సినిమాపై తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టిందీ భామ. పవన్‌కల్యాణ్ తన అభిమాన నటుడని, ఆయనతో తెరను పంచుకోవడంతో తన కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేసింది. చక్కటి కథాబలం ఉన్న గొప్ప చిత్రంలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నానని, ప్రేక్షకులు తెరపై ఓ అద్భుతాన్ని చూడబోతున్నారని చెప్పుకొచ్చింది. ఇటీవల పవన్‌కల్యాణ్ ఇన్‌స్టాగ్రామ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తాను నటించిన కొన్ని సినిమాల క్లిప్పింగ్స్‌తో కూడిన వీడియోను షేర్ చేశారు. ఇందులో 'హరిహర వీరమల్లు' చిత్రంలో నిధి అగర్వాల్‌తో తీయించుకున్న ఫొటో కూడా ఉంది. ఈ ఫొటో స్క్రీన్‌షాట్‌ను అభిమానులతో పంచుకుంది నిధి అగర్వాల్. 'హరిహర వీరమల్లు' తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిపోతుందని ఆనందం వ్యక్తం చేసింది.

# ఉస్తాద్, వీరమల్లు సినిమాలపై పవన్ తన నిర్ణయం చెప్పేశాడా.. వాటి ఫ్యూచర్ ఏంటి..?



పవన్ కళ్యాణ్ తో సినిమా అంటే ఇప్పుడు అంత ఈజీ కాదనే విషయం నిర్మాతలకు కూడా తెలుసు. ఆయన రాజకీయాల్లో ఎంత బిజీగా ఉన్నాడో కూడా ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇలాంటి టైంలో ఒప్పుకున్న సినిమాలకు ఆయన డేట్స్ ఇస్తాడు అని ఊహించడం అత్యాశే అవుతుంది. పవన్ తో సినిమా చేయాలంటే ఒకటి ఎదురు చూసే ఓపికైనా ఉండాలి.. లేదంటే ఆయనను వదిలేసి మరో సినిమా చేసే ధైర్యమైనా ఉండాలి. ఈ రెండు లేకపోతే ఏళ్ల తరబడి ఆయన కోసం వెయిట్ చేయాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ లిస్టులో ఇప్పటికే క్రిష్, హరీశ్ శంకర్ లాంటి దర్శకులున్నారు. మూడు నాలుగు సంవత్సరాలుగా పవన్ కళ్యాణ్ సినిమాతోనే బిజీగా ఉన్నారు ఈ ఇద్దరు దర్శకులు. కానీ అటు క్రిష్ తెరకెక్కిస్తున్న హరిహర వీరమల్లు.. ఇటు హరీశ్ తెరకెక్కిస్తున్న ఉస్తాద్ రెండు పూర్తి కాలేదు. ఇంకా చెప్పాలంటే మూడేళ్లుగా సెట్స్ పై ఉన్న హరిహర వీరమలు కనీసం 50% షూటింగ్ కూడా పూర్తి చేసుకోలేదు. మరోవైపు ఉస్తాద్ కూడా పది రోజులకు మంచి షూటింగ్ జరగలేదు. కానీ వీటి తర్వాత పవన్ ఒప్పుకున్న భీమ్లా నాయక్, వకీల్ సాబ్, బ్రో లాంటి సినిమాలు పూర్తి అయిపోయాయి. ఓజీ కూడా ఇప్పటికే 70% షూటింగ్ పూర్తి చేసుకుంది. మరో 15 రోజులు పవన్ కళ్యాణ్ దయ తలిస్తే షూటింగ్ పూర్తి అయిపోతుంది.. సినిమా డిసెంబర్ లో విడుదల అయిపోతుంది. ఇదంతా బాగానే ఉంది.. కానీ హరిహర వీరమల్లు, ఉస్తాద్ మాత్రం తాను ఇప్పట్లో చేయలేనని నిర్మాతలకు చాలా స్పష్టంగా పవన్ కళ్యాణ్ చెప్పినట్టు తెలుస్తోంది. ఇదే విషయం %ూవీ% రత్నం కూడా చెప్పాడు. ఏపీలో ఎన్నికలు అనుకున్నట్టు షెడ్యూల్ ప్రకారం జరిగితే వీరమల్లు షూటింగ్ అయిపోతుంది. లేదంటే వచ్చే ఏడాది ఆ సినిమా సంగతి చూసుకుంటామని చెప్పాడు రత్నం. ఈ లెక్కన ఈ సంవత్సరం వీరమల్లు సినిమా వైపు పవన్ కళ్యాణ్ వెళ్లడనే విషయం అర్థం అయిపోతుంది. మరోవైపు హరీశ్ శంకర్ సినిమా ముచ్చట కూడా అంతే. అందుకే రవితేజకు ఓ కథ చెప్పి ఒప్పించాడు ఈయన. పవన్ పొలిటికల్ టెన్షన్స్ అన్ని పూర్తయిన తర్వాత ఉస్తాద్ మళ్లీ మొదలు పెట్టాలని చూస్తున్నాడు. ఆ లోపు కుదిరితే రవితేజ సినిమా చేయాలని ఆలోచిస్తున్నాడు హరీశ్. ఈ లెక్కన 2023లో పవన్ కళ్యాణ్ నుంచి బ్రో, ఓజీ మాత్రమే వస్తాయి. మిగిలినవన్నీ ఎన్నికల తర్వాత చూసుకుందామని క్లారిటీ ఇచ్చేశాడు జనసేనాని.

# పవన్ కళ్యాణ్ ఉన్నాడనే ఆ సినిమా ఒప్పుకున్నా : కేతికా శర్మ



'జయాపజయాలు మన చేతిలో ఉండవు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ కష్టపడాలి. ఫలితం గురించి ఆలోచించొద్దు' అని చెప్పింది కేతికా శర్మ. 'రొమాంటిక్' 'రంగ రంగ వైభవంగా' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఈ భామ ప్రస్తుతం 'బ్రో' చిత్రంలో సాయిధరమ్‌తేజ్ సరసన నటిస్తున్నది. సముద్రఖని దర్శకుడు. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా సోమవారం కేతికా శర్మ పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'పవన్‌కల్యాణ్ నటిస్తున్న సినిమా ఇది. అందుకే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే అంగీకరించా. పవన్‌కల్యాణ్ కాంబినేషన్‌లో నాకు సీన్స్ లేవు కానీ..ఆయన సినిమాలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ సినిమాలో నేను సాయిధరమ్‌తేజ్ ప్రేయసిగా కనిపిస్తాను. నటనకు మంచి స్కోప్ ఉన్న పాత్ర ఇది. చక్కటి సందేశంతో మెప్పిస్తుంది. నటిగా మరింత పరిణితి సాధించడానికి ఈ పాత్ర దోహదపడింది. త్రివిక్రమ్ అద్భుతమైన సంభాషణలు ఈ సినిమాకు పెద్ద బలంగా నిలుస్తాయి. షూటింగ్ సందర్భంలో పవన్‌కల్యాణ్‌ను ఓసారి కలిశాను. ఆయనతో జరిపిన ఐదు నిమిషాల సంభాషణ ఎన్నో అనుభూతులను మిగిల్చింది. ఈ సినిమా తర్వాత మరిన్ని మంచి అవకాశాలు వస్తాయని భావిస్తున్నా. బయోపిక్ చిత్రంలో నటించాలన్నది నా డ్రీమ్. ప్రస్తుతం ఆహా స్టూడియోస్‌తో ఓ సినిమా చేస్తున్నా. ఆ వివరాలను త్వరలో వెల్లడిస్తా' అని చెప్పింది.

# నేనేమీ ప్రెగ్నెంట్ కాదు..

## పెళ్లి గురించి అడిగితే తాప్సీ బోల్డ్ కామెంట్స్



సౌత్, నార్త్ ఇండస్ట్రీలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సొట్టబుగ్గల సుందరి తాప్సీ పన్ను బాలీవుడ్ లో కథానాయిక ప్రాధాన్యం ఉన్న పాత్రలకు ముందు వరుసలో ఉంటుంది. తెర బయట సైతం ధైర్యంగా తన అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తుంటుందన్న పేరుంది ఆమెకు. ప్రస్తుతం తాప్సీ 'డంకీ', 'ఏలియన్' తదితర చిత్రాల్లో నటిస్తోంది. కాగా, చాలా కాలంగా సోషల్ మీడియాకు దూరంగా ఉన్న తాప్సీ.. సోమవారం తన అభిమానులతో సరదాగా ముచ్చటించింది. ఈ సందర్భంగా తాప్సీని పలువురు నెటిజన్లు ఆసక్తికర ప్రశ్నలు వేశారు.ఓ నెటిజన్ 'మీ పెళ్లి ఎప్పుడు..?' అంటూ ప్రశ్నించారు. దీనికి తాప్సీ తనదైన స్టైల్‌లో సమాధానం ఇచ్చింది. 'నేనింకా ప్రెగ్నెంట్ కాలేదు. కాబట్టి, అతి త్వరలో పెళ్లి చేసుకునే ఆలోచన లేదు' అంటూ చాలా బోల్డ్ గా సమాధానమిచ్చింది. దీంతో తాప్సీ చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి.

## ప్రాజెక్ట్- నుంచి దీపికా పదుకొనె

# ఫస్ట్‌లుక్ పోస్టర్ రిలీజ్



మరో మూడు రోజుల్లో రిలీజ్ కాబోతున్నప్రాజెక్ట్- గ్లింప్స్ కోసం ప్రభాస్ అభిమానులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఈ నెల 20న శాండియాగో కామిక్ కాన్ ఈవెంట్‌లో 'ప్రాజెక్ట్-కె' టైటిల్‌తో పాటు చిత్ర ట్రైలర్, విడుదల తేదీని ప్రకటించబోతున్నారు. ఒక భారతీయ సినిమా అంతర్జాతీయ స్థాయిలో కామిక్ కాన్‌లో తొలిసారి ఎంట్రీ ఇవ్వడం అనేది ప్రభాస్ అభిమానులనే కాదు టాలీవుడ్ సినీ ప్రియులందరినీ తీవ్ర ఎగ్జైట్‌మెంట్‌కు గురి చేస్తుంది. ఎందరో మహామహులకు సాధ్యం కానీ ఈ ఫీట్‌ను తెలుగు టీమ్ సాధించడం నిజంగా గొప్ప విషయమే. మార్వెల్, డీసీ లాంటి సంస్థలు వాళ్ల సినిమాలను ఇక్కడే ప్రమోట్ చేసుకుంటారు. ఇక ఇప్పుడు ఇదే వేదికపై ఒక తెలుగు సినిమా ప్రమోషన్‌లు స్టార్ట్ చేయబోతుందంటే మాములు విషయం కాదు. కాగా ఇప్పటివరకు ప్రాజెక్ట్-%ఖ% నుంచి ఒక్క మేజర్ పోస్టర్‌లు రిలీజ్ కాలేదు. దీనిపై ప్రభాస్ అభిమానులు కాస్త గుర్రుగానే ఉన్నారు. షూటింగ్ స్టార్ట్ అయి నెలలు గడుస్తున్నా సినిమాలోని మేయిన్ పాత్రలకు సంబంధంచిన పోస్టర్లు ఒక్కటి కూడా రిలీజ్ చేయడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా తాజాగా ఈ సినిమా నుంచి దీపికా ఫస్ట్ లుక్ పోస్టర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. నాచురల్ లుక్ లో ఉన్న దీపికా పోస్టర్ అదిరిపోయింది. గ్లింప్స్ రిలీజయ్యే వరకు ప్రతీ రోజు ఈ సినిమాలో మేయిన్ కాస్ట్ పోస్టర్లను రివీల్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొనె, కమల్ హాసన్, దిశా పటాని స్టార్ కాస్ట్ నటిస్తుంది.టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రభాస్‌కు జోడీగా దీపికా పదుకొనే, దిశా పటానీ నటిస్తున్నారు. బిగ్‌బీ అమితాబ్ కీలకపాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో కమల్ హాసన్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించబోతున్నాడు. వైజయంతీ బ్యానర్‌పై అశ్వినీదత్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. సంక్రాంతికి టార్గెట్ ఫిక్స్ చేసుకున్నా.. షూటింగ్ ఇంకా చాలా పెండింగ్ ఉండటంతో అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు.

## బేబీ సినిమాపై మాస్ రాజా ప్రశంసలు..

### గొప్ప సినిమా తీశారంటూ ట్వీట్

ప్రస్తుతం యూత్ అంతా జపిస్తున్న మంత్రం బేబీ. టీజర్,ట్రైలర్‌ల నుంచి పాటలు, ప్రీమియర్‌ల వరకు ప్రతీది సెన్సేషనే. పైగా చిత్రయూనిట్ అందరూ సినిమా కల్ట్ బొమ్మ అని ప్రమోషన్‌లు జరపడంతో అందరిలోనూ అమితాసక్తి నెలకొంది. శుక్రవారం రిలీజైన ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది. అయితే మెజారిటీ ఆడియెన్స్ మాత్రం లెంగ్త్ సంగతి పక్కన పెడితే సినిమా మాత్రం అద్భుతంగా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. ముఖ్యంగా వైష్ణవి పర్‌ఫార్మెన్స్ మాత్రం ఇరగదీసిందని అంటున్నారు. ఆనంద్ దేవరకొండ సైతం మెచ్యురుడ్ పర్‌పర్ఫార్మెన్స్ ఇచ్చాడని కామెంట్స్ చేస్తున్నారు. ఫస్ట్ వీకెండ్లోనే బ్రేక్ ఈవెన్ కంప్లీట్ చేసుకుని లాభాల బాట పట్టింది. ఇప్పటికే అన్ని ఏరియాల బయ్యర్లు ప్రాఫిట్ జోన్ లోకి వచ్చేశారు. వీక్ డేస్ లో కూడా టిక్కెట్లు హాట్ కేకులు అమ్ముడవుతున్నాయి. ఫైనల్ రన్ లో ఈ సినిమా రూ.50 కోట్ల మార్క్ ను ఈజీగా టచ్ చేసే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమాను చూసిన రవితేజ.. చిత్రయూనిట్ పై ప్రశంసలు కురిపించాడు.

బేబీ సినిమాను ఇప్పుడే చూశానని, తనకు బాగా నచ్చిందని మాస్ రాజా చెప్పుకొచ్చాడు. 'సాయి రాజేష్ అద్భుతంగా సినిమానూ రూపొందించాడు. సాంకేతిక బృందం గొప్పగా పని చేసారు.

# బేబీ పయనం ఇంకా ఎంత దూరం..

## ఫుల్ రన్ లో 30 కోట్లు వస్తాయా..?



హిట్.. సూపర్ హిట్.. బ్లాక్ బస్టర్.. సెన్సేషనల్ బ్లాక్ బస్టర్.. ఇలా ఓ సినిమా విజయానికి ఎన్ని కొలమానాలున్నాయో అన్నీ బేబీ సినిమాకు సరిపోతాయి. అసలు ఈ సినిమా కలెక్షన్స్ రేంజ్ చూసి అందరికీ కండ్లు బైర్లు కమ్ముతున్నాయి. కచ్చితంగా మంచి కలెక్షన్స్ వస్తాయని అందరూ అనుకున్నారు.. కానీ నిర్మాతలు కూడా నిర్ఘాంతపోయేలా.. బాక్సాఫీస్ దుమ్ము దులిపేలా బేబీ సినిమాకు కలెక్షన్స్ వస్తాయని ఊహిచంలేదు. మొదటిరోజు దాదాపు 3 కోట్లకు పైగా షేర్ వసూలు చేసిన ఈ సినిమా.. మూడో రోజు 4 కోట్లకు పైగా షేర్ వసూలు చేసింది. సాధారణంగా మొదటి సోమవారం ఏ సినిమాకైనా కలెక్షన్స్ తగ్గుతాయి. కానీ బేబీ సినిమాకు మాత్రం ఊహించని విధంగా వచ్చాయి. యూత్ కు కనెక్ట్ అవుతుందని తెలుసు కానీ మరి ఈ రేంజ్ లో కనెక్ట్ అవుతుంది అని దర్శక నిర్మాతలు కూడా ఊహించలేదు. ఈ సినిమాకు వస్తున్న కలెక్షన్స్ చూసి దర్శకుడు సాయి రాజేశ్ కూడా షాక్ అయ్యాడు కచ్చితంగా వర్కింగ్ డే కలెక్షన్స్ తగ్గుతాయని అనుకున్నాను.. కానీ ఈ రేంజ్ లో బేబీ కలెక్షన్ల ప్రభంజనం సృష్టిస్తుందని ఊహించలేదు అంటూ సాయి రాజేశ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీన్నిబట్టి సినిమా రేంజ్ ఏంటో అర్థం అవుతుంది. కచ్చితంగా నాలుగో రోజు కూడా 3 కోట్లకు పైగా షేర్ వసూలు చేసేలా కనిపిస్తుంది ఈ సినిమా. ఇప్పటికే డిస్ట్రిబ్యూటర్స్ అందరికీ లాభాల పంట పండిస్తుంది. కేవలం మూడు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ అయిపోవడమే కాదు.. 4 కోట్ల లాభాలు కూడా తీసుకొచ్చింది బేబీ. దీని దూకుడు చూస్తుంటే మరో 15 కోట్ల షేర్ ఈజీగా వచ్చేలా కనిపిస్తోంది. ఇదేగాని జరిగితే 30 కోట్లకు పైగా షేర్ వసూలు చేసి.. ఈ సంవత్సరం కాదు గత కొన్ని సంవత్సరాలుగా మరే చిన్న సినిమా చేయలేని అరుదైన ఫీట్ సాధిస్తుంది బేబీ. రూ. 8 కోట్ల బ్రేక్ అనుకున్నప్పుడు అందరూ షాక్ అయ్యారు. ఈ సినిమాకు నిజంగా ఇంత సీన్ ఉందా అని.. కానీ రెండు రోజుల్లోనే ఆ కలెక్షన్స్ తీసుకొచ్చింది. బేబీ సినిమాలో అడల్ట్ కంటెంట్ ఉన్నా కూడా ఎమోషన్స్ కు బాగా కనెక్ట్ అయ్యారు ప్రేక్షకులు. ముఖ్యంగా యువత ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారు. 20 ఏళ్ల కింద 7/%స్త్ర% బృందావన్ కాలనీ ఎలా అయితే అప్పటి యూత్‌కు కల్ట్ సినిమాగా మిగిలిపోయిందో.. ఈ జనరేషన్ యూత్‌కు బేబీ కూడా అలాగే కల్ట్ అయిపోయింది. కచ్చితంగా ఈ సినిమా సంచలనాలు మరో రెండు వారాల వరకు కొనసాగడం ఖాయం. బ్రో వచ్చేంతవరకు మరో సినిమా లేదు. కాబట్టి నెక్స్ట్ వీక్ కూడా బేబీ దూకుడు నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుంది. ఏదేమైనా కెరీర్ మొదలు పెట్టినప్పటి నుంచి సరైన విజయం కోసం చూస్తున్న ఆనంద్ దేవరకొండకు బేబీ సరైన బ్లాక్ బస్టర్ ఇచ్చింది. అన్నకు అర్జున్ రెడ్డి.. తమ్ముడికి బేబీ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ కూడా వస్తున్నాయి. మరి దీన్ని ఆనంద్ తన కెరీర్‌కు ఎంత వరకు యూస్ అయ్యేలా ప్లాన్ చేసుకుంటాడో చూడాలి.

# ఏసీపీకి అక్రమ నిర్మాణాలే ముద్దు

- అధికారులం మేమున్నాం, అక్రమ నిర్మాణాలు కట్టుకోవచ్చు
- టౌన్ ప్లానింగ్ ఏసిపి కనుసైగల్లో జోరుగా నిర్మాణాలు
- పత్రికలో కథనాలు వచ్చిన చర్యలు తీసుకోలేని ఎసిపి ముంతాజ్ బేగం
- నోటీసులు ఇవ్వరు, కూల్చివేతలు చేయరు, లంచాలు తీసుకుంటారు మౌనంవహిస్తారు అంతే
- అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకోరా.?


ఏసీపీ మేడమ్
అక్రమ నిర్మాణాలపై చర్యలేవి.?


లంచం కొట్టు
ఎన్ని అంతస్తులైనా కట్టు

సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ పాలనలో అవినీతి రాజమేలుతోంది. పత్రికలలో కథనాలు వచ్చిన చర్యలు తీసుకోలేని దుస్థితి నెలకొన్నది అంటే అసలు అవినీతిని కట్టడి చేయాలన్న చిత్తశుద్ధి జిహెచ్ఎంసి ఉన్నత అధికారులకు, కమిషనర్ కు లేదని ప్రజలు బహటంగానే విమర్శిస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయని అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ ఏసిపి ముంతాజ్ బేగం చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతూ లంచాలు తీసుకొని దినపత్రికల్లో అక్రమ నిర్మాణాలపై కథనాలు వచ్చిన స్పందించకపోవడం చూస్తుంటే ఇంత అవినీతి జరిగిన ఉన్నత అధికారులు నిద్రపోతున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

అక్రమ నిర్మాణదారులు అధికారులు చేతులు కలిపారా అన్న సందేహం కలుగుతోంది. ఎన్నో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న వీరికి కనబడుట లేవా.? టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్రమ నిర్మాణాలే ముద్దా.? ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న ఎందుకని చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఉన్నతాధికారులకు ట్విట్టర్లో ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించకపోవడం చూస్తుంటే అక్రమ నిర్మాణదారులు అధికారులను ఎలా ప్రసన్నం చేసుకున్నారో ఇట్టే అర్థమవుతుందని లేదు అంటే సికింద్రాబాద్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ ఏసిపి ముంతాజ్ బేగం కు ప్రత్యేక చట్టం ద్వారా వీరికి అనుమతులు కేటాయించారా.?
పక్కింటి నెంబర్ 11-1-778/3 వద్ద అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణం జరుగుతుంటే ఏసిపి దాదాపు 5 లక్షల వరకు లంచాలు తీసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అందుకోసమే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇలా అక్రమ అపార్ట్మెంట్లను ప్రోత్సహించడం సికింద్రాబాద్ సర్కిల్ ఏసీపికి వెన్నతో పెట్టిన విద్యగా మారిందన్నారు. విజిలెన్స్ అధికారులు సైతం మేనేజ్ చేస్తున్నారని వాళ్లు కూడా చర్యలు తీసుకోకుండా టౌన్ ప్లానింగ్ ఏసీపీ లతో చేతులు కలిపి విజిలెన్స్ అధికారులు చర్యలు తీసుకోకుండా అమ్ముడు పోతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ ఏసిపి పై చర్యలు తీసుకోవడం లేదంటే ఎంత మొత్తంగా వీరి మధ్యలో రహస్య ఒప్పందాలు జరుగుతున్నాయో అర్థమవుతుందని ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని ఉన్నతాధికారులు జేబులో నింపుకొని భారీగా ఆస్తులు కూడా పెడుతున్న వీరిపై ఏసీబీ అధికారులు ఎందుకు నిఘా పెడతలేరని ప్రభుత్వ విధుల్లో చేరినప్పుడు వీరి ఆస్తి ఎంత ఇప్పుడు వీరి ఆస్తి ఎంత.? అధికారులు టౌన్ ప్లానింగ్ ఏసిపి పై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. దినపత్రికల్లో అక్రమ నిర్మాణాల పై ప్రచురించిన చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గ్రేటర్ హైదరాబాదులో ఉన్న అక్రమాలకు అవినీతికి పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారుల పై ఎలా స్పందిస్తారో చూడాలి.

**నెలలు గడిచిన చర్యలు లేవు లంచాలు తీసుకున్నారు కదా..**

28 ఏప్రిల్, 9 మే నాడు పత్రికలో కథనాలు వచ్చిన ఇప్పటివరకు ఏసీపి ముంతాజ్ బేగం చర్యలు తీసుకోలేదంటే ఎంత భారీగా లంచాలు తీసుకున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇదే కాదు సర్కిల్ పరిధిలో ఒక్క అక్రమ నిర్మాణం పై కూడా చర్యలు తీసుకోలేదు ఓన్లీ లంచాలే తీసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ఇంకా వరద గుప్పిట్లోనే దేశ రాజధాని ఢిల్లీ



**ఢిల్లీ (ప్రశ్న న్యూస్ )** గత కొన్నిరోజులుగా కుండపోత వానలు, వరదలతో ఉత్తరాది రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు, వరదలు ఇప్పటికీ వీడలేదు. యమునా నది మహోగ్ర రూపం ఇంకా కొనసాగుతూనే ఉంది. వారం రోజులుగా వరద గుప్పిట్లోనే ఉన్న ఢిల్లీ నగరం.... భారీ వర్షాలు కురుస్తూనే ఉండడంతో ఇప్పట్లో జల దిగ్బంధనం నుంచి బయటపడే పరిస్థితులు కనిపించడంలేదు. దేశ రాజధానిలోని ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి. ఐపీ ఫ్లైఓవర్ వద్ద డ్రెయిన్ పొంగిపొర్లుతోంది. దాంతో రాజ్ ఘాట్ నుంచి నిజాముద్దీన్ వరకు మురికినీటితో నిండిపోగా, ఆ మార్గంలో ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు, ఢిల్లీకి ఇంకా వానలు తొలగిపోలేదని, రేపు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. అటు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఝార?ండ్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో మరో 5 రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## ఒడిశాలో రెండు ముక్కలైన జాతీయ రహదారి బ్రిడ్జి

- చెన్నై-కోల్‌కతాలను కలిపే జాతీయ రహదారి 16లో ఘటన
- 2008లో నిర్మించిన బ్రిడ్జి.. నాణ్యతలేమి కారణంగా కూలినట్లు వెల్లడి
- వంతెన పైకి రాకపోకల నిలిపివేత.. వాహనాల దారి మళ్లింపు



**ఒడిశా (ప్రశ్న న్యూస్ )**ఒడిశాలోని జెయ్‌పోర్‌లోని రసల్‌పూర్ బ్లాక్ సమీపంలో చెన్నై-కోల్‌కతాలను కలిపే జాతీయ రహదారి-16పై మంగళవారం వంతెన తెగిపోయింది. ఈ వంతెన కూలిపోయి.. రోడ్డు రెండు ముక్కలు కావడంతో వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఇందులో ఒకవైపు వంతెన రోడ్డుపైకి ఒరిగిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ వంతెన 2008లో నిర్మించారు. ఈ వంతెన కూలిపోవడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు %చీనాూ×% ప్రాజెక్ట్ డైరెక్టర్ జేపీ వర్మ తెలిపారు. నాణ్యతలేమి కారణంగానే బ్రిడ్జి కూలిపోయిందని స్థానికులు చెబుతున్నారు. ప్రాథమికంగా నిర్మాణ వైఫల్యం కనిపిస్తోందని, నిపుణుల కమిటీ వచ్చాక ఎప్పుడు పునరుద్ధరించగలమో చెప్పలగమని జేపీ వర్మ తెలిపారు. ఒడిశా టీవీ ప్రకారం.. స్థానికులు కొంతమంది ఈ వంతెనలో కొంత భాగం ఒరిగిపోయినట్లు గుర్తించారు. అదృష్టవశాత్తూ ఆ సమయంలో అక్కడి నుండి ఏ వాహనం కూడా వెళ్లలేదు. అంతకుముందు భువనేశ్వర్ వైపు వెళ్తోన్న ఓ బస్సు ఉదయం వంతెనను దాటింది. ఆ తర్వాత ఆ వంతెన నిర్మాణంలోని ఓ స్పాన్ క్రమంగా పడిపోవడం ప్రారంభించడం స్థానికులు గుర్తించారు. ఆ తర్వాత పెద్ద ఎత్తున శబ్దంతో కిందకు పడిపోయి, రెండుగా విడిపోయింది. ఆ సమయంలో అక్కడ ఉన్న ఓ ట్రాక్టర్ డ్రైవర్, ఓ హోంగార్డ్ అప్రమత్తమై వంతెన పైకి రాకపోకలను నిలిపివేశారు.శ్రీధర్ దాస్ అనే స్థానికుడు ఒడిషా టీవీతో మాట్లాడుతూ.. తాము వంతెన దగ్గరలో కూర్చున్నామని, ఆ సమయంలో వాహనం వెళుతున్నప్పుడు పెద్ద శబ్దం వినిపించిందని, వెంటనే అక్కడకు వెళ్లి చూడగా వంతెన భాగం కూలుతున్నట్లుగా కనిపించిందని చెప్పాడు. విషయం తెలియగానే సంఘటన స్థలానికి చేరుకున్న కౌకియా పోలీసులు వందలాది వాహనాలను మళ్లించారు.

# స్వామి ఏమి ఈ అవినీతి లీలలు

- అనుమతిలేని భవనాల నిర్మాణంతో ఏటా రూ.కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి
- అధికారుల ఎదుటే రోడ్డుపైఅక్రమ నిర్మాణాలు -పట్టించుకోని అధికారులు, పత్తలేని సిబ్బంది






కాసులకు సై..
నిబంధనలు జాంతా నై

**దమ్మాయిగూడ( ప్రశ్న న్యూస్)** నోట్ల రద్దు తర్వాత మన దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో విచ్చలవిడిగా చాలా మంది నిర్మాణాలపై మొగ్గు చూపడంతో గతంలో ఎన్నడూలేని విధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇందుకు ఉదాహరణ దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలని చెప్పవచ్చు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని ప్రభుత్వం చెబుతున్నా కొన్ని చోట్ల నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు. అధికార బలం, ధన బలంతో యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. రహదారిపైనే అక్రమ నిర్మాణాలకు పూనుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా దమ్మాయిగూడ మున్సిపల్ అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులతో ముందుగానే కమిషనర్ అంతర్గత ఒప్పందాలు చేసుకొని వారి అండదండలతోనే అక్రమార్కులు రెచ్చిపోతున్నారు అని స్థానిక ప్రజలు అంటున్నారు.ఇదే రోడ్డు మార్గంరూటులో మున్సిపల్ అధికారులు, సిబ్బంది రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత పెద్ద ఎత్తునా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్డులో చేపడుతున్న నిర్మాణాలకు అధికార పార్టీకి చెందిన ఓ ప్రజా ప్రతినిధి అండదండలు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు నిర్మాణం వద్ద కాపలా కాసి మరీ కట్టడాలను నిర్మిస్తున్నారు. సామన్యులు ఇండ్లు నిర్మించుకోవాలంటే రూల్స్ మాట్లాడే మున్సిపల్ అధికారులు, ఇంత పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా నోరు మెదపడం లేదు అంటే ఎంత స్థాయిలో అమ్ముడుపోయారు అర్థం చేసుకోవచ్చు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతున్నది. ఇప్పటికైనా కలెక్టర్, మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## భారత్ నుంచి పలు సందర్భాల్లో తరలించిన
## 105 కళాఖండాలను తిరిగి అప్పగించిన అమెరికా



**అమెరికా (ప్రశ్న న్యూస్ )**ప్రాచీన కాలం నుంచి భారత్ విలువైన వస్తు సంపదకు నిలయమన్న సంగతి తెలిసిందే. అయితే, కొన్ని శతాబ్దాలుగా అనేక విలువైన కళాఖండాలు దేశం దాటి పోయాయి. కోహినూర్ వజ్రం, టిప్పు సుల్తాన్ ఖడ్గం వంటి వెలకట్టలేని వస్తువులు ఈ కోవలోకి వస్తాయి. ఈ నేపథ్యంలో, కీలక పరిణామం చోటుచేసుకుంది. వివిధ సందర్భాల్లో భారత్ నుంచి తరలించిన 105 కళాఖండాలను అమెరికా తిరిగి అప్పగించింది. ఇవాళ న్యూయార్క్ లోని భారత కాన్సులేట్ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో భారత రాయబారి తరణ్ జిత్ సింగ్ సంధూకు వాటిని అమెరికా అధికారులు అందజేశారు. ఈ అపురూప వస్తువుల్లో తూర్పు భారతదేశానికి చెందినవి 47, మధ్య భారతదేశానికి చెందినవి 22, ఉత్తర భారతదేశానికి చెందినవి 6, దక్షిణ భారతదేశానికి చెందినవి 27, పశ్చిమ భారతదేశానికి చెందినవి 3 ఉన్నాయి. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించడం తెలిసిందే. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో, ఆ కళాఖండాలను తిరిగి భారత్ కు ఇచ్చేస్తామని అమెరికా హామీ ఇచ్చింది.

# బోయిన్పల్లి మార్కెట్లో “వందగేదెలు” కూరగాయలపై దాడి

- బోయిన్పల్లి మార్కెట్ అధికారుల నిర్లక్ష్యం, పశువులకు మేతగా మారిన కూరగాయలు
- బోయిన్పల్లి మార్కెట్లో లక్షల సరుకు మేస్తున్న గేదెలకి - గేట్ “ఫ్రీ “ ఎంట్రీ
- బోయిన్పల్లి మార్కెట్లో వంద - బర్రెలు సరుకు పై దాడి.
- ప్రతి రోజూ మార్కెట్లో మేకలు, ఆవులు, గేదెలు,పందులు కుక్కలు సంచరిస్తున్న సెక్యూరిటీ జాడేది.?
- రైతన్న సరుకుకు ఏది భద్రత.? - ఎంగిలి,మంగిలి చేస్తున్న పశువులు, రోగాలతో నగర జీవులు.
- సర్కార్కి కోట్ల ఆదాయం, అధికారులకు జీతబెత్తులు, రైతన్నకి రాని లాభం.
- మార్కెట్లో నిత్యం ఐదొందల టన్నుల వ్యర్థాలు,వంద టన్ను లు పశువులు మేస్తున్నాయి.
- పశువుల కాపరి ఇచ్చే తాయి లాలకు గేట్ “ఫ్రీ” - మార్కెట్ సంచాలకులు నిర్లక్ష్యం, రైతన్నలకు శాపం.
- కాగితాలపై విధులు,”ఫీల్డు” మాటేమిటి, అధికారుల అవగాహన లోపం



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్ )** డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో నిన్న మంగళవారం ఓ వింత చోటు చేసుకుంది.స్వారీ...స్వారీ...రోజు వింతలే బోయిన్పల్లి మార్కెట్లో.యధ రాజా తదా ప్రజా అనే “చందనం” లా ఉంది బోయిన్పల్లి మార్కెట్ పరిస్థితి.పాపం రైతన్న ఆర్నాలు కష్టపడిపంటను చెజిక్కుంచుకొని, గిట్టుబాటు ధరకు అమ్ముకుందాం అంటే బోయిన్పల్లి మార్కెట్ రైతు పాలిట శాపంగా మారిందని చెప్పకనే చెబుతున్నాయి పశువుల జాతర. ఉదయం, పగలు రాత్రి తేడా లేకుండా మార్కెట్ యార్డు లోమేకలు, గొర్రెలు, ఆవులు, గేదెలు పందులు కుక్కలు సంచరిస్తున్న పట్టించుకునే నాథుడే లేడంటే నమ్మశక్యంగా లేదు.రైతన్న (పంట) కూరగాయల సరుకు యార్డుకు తరలించాక పూర్తి బాధ్యతలు కమీషన్ ఏజెంట్లది, అలాగే మార్కెట్ అధికారులది కానీ ఇక్కడ పరిస్థితి తలకిందులుగా ఉందంటున్నారు రైతులు. మాయాబజార్ సినిమా లో ఘటోత్కచుడు కి పంచ పర్మాణాలు పెట్టినట్లు, మార్కెట్లో పశువులకి వాటికి ఇష్టమైన అన్ని రకాల కూరగాయలు యార్డులో దర్శనం ఇవ్వడంతో వెనక, ముందు ఆలోచించకుండా మూటలు పై వంద బర్రెలు నిన్న దాడి చేసిన సంఘటనఆలస్యం గా వెలుగులోకి వచ్చింది, సామాన్యంగా పశువులు పొలం లోనో, పశువుల పాకలోను గడ్డిఆరగిస్తాయి, కానీ బోయిన్పల్లి లో ఉన్న గేదెలు పందులు మేకలను వీరి యాజమాని లోపాయికారీ గా బోయిన్పల్లి మార్కెట్లో అధికారులను లోబర్చుకొని పశువులను యార్డులో మేత కోసం తిప్పు తారు.ఇంతపెద్ద మార్కెట్లో ఎంతమంది ఉద్యోగులు ఉన్న ఇంతపెద్ద ఆకారంలో ఉండే గేదెలు సంచరిస్తున్న సెక్యూరిటీ కి కానరావడం లేదంటే వారికి నజారాన బాగానే అందుతుంది అన్నమాట.అటుగ వెల్తున్న సదరు కమీషన్ ఏజెంట్ మార్కెట్లో విధులు నిర్వహిస్తున్న గేట్ ఎంట్రీ పొరుగు సేవ ఉద్యోగిని గేదెలు మార్కెట్లో కి వెల్తున్నాయి, ఎవరు పట్టించుకోవడంలేదు అని ప్రశ్నించడం తో ఆయన ఇచ్చిన సమాధానం అది నా “డ్యూటీ “ కాదు సార్.మీరు కార్యాలయం లో ఫిర్యాదు చేసుకోండి అంతేకానీ నాపై చిర్రు బుర్రు ఏంటి సార్ అని బదులిచ్చాడు.ఇది మార్కెట్ పరిస్థితి.ఇప్పటికైనా అధికారులు నిద్ర లేచి రైతన్నల (సరుకుకు) కష్టాన్ని భద్రత కల్పించాలని బోయిన్పల్లి మార్కెట్ కమీషన్ ఏజెంట్లు డిమాండ్ చేస్తున్నారు.లేని యెడల డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, డైరెక్టర్ ఆఫ్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖడైరెక్టర్ లక్ష్మి బాయి, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి ఫిర్యాదు చేస్తాం అంటున్నారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588